జనం రిపోర్టర్

జనం రిపోర్టర్ జనం జన శ్రేయస్సే మా లక్ష్యం

జనం

రిపోర్టర్ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 01 సంచిక : 294, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -25 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోంది: షర్మిల




- ఏపీలో మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్న షర్మిల
- నష్టాల ఘాటుకు మిర్చి రైతు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడని ఆవేదన
- కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్లతో కారం కొడుతోందని ఆగ్రహం

అమరావతి : ఏపీలో మిర్చి రైతుల పరిస్థితి దయనీయం గా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని మిగతా..2లో




## నిస మనస్తత్వాలు... కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్

- మహా కుంభమేళాపై విపక్షాల విమర్శలు
- విదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారన్న మోదీ
- కుంభమేళా ఐక్యతా చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తుందని వెల్లడి

న్యూఢిల్లీ : మహా కుంభమేళాపై విపక్షాలు చేస్తున్న విమర్శల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. బానిస మనస్తత్వాలు ఉన్నవారే ఇలా హిందూ మత విశ్వాసాలపై దాడి చేస్తుంటారని మండిపడ్డారు. మన నమ్మకాలు, మన దేవాలయాలను, మన సంస్కృతిని, మన సిద్ధాంతాలపై దాడి చేస్తుం టారని అన్నారు. విదేశీ మద్దతు ఉన్న కొందరు నేతలు హిందూ మతాన్ని వెక్కిరి స్తుంటారని, తప్పు బడుతుంటారని... దేశాన్ని బలహీన పర్చేందుకు ప్రయత్ని స్తుంటారని మోదీ ధ్వజ మెత్తారు.

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు

# సర్వం సిద్ధమైంది.

ఏపీ అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధం..ప్రతిపక్ష హోదా కోసం వైసీపీ డిమాండ్..

- సోమవారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.
- అయితే ఈ సమావేశాలకు హాజరవుతున్నామని వైసీపీ ప్రకటించడంతో వాతావరణం ఆసక్తికరంగా మారింది.
- జగన్‌తో సహా ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్ష హోదాను డిమాండ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.




ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధమైంది. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. అనంతరం సభ మరుసటి రోజుకు మిగతా..2లో

## ఇక కిక్కే కిక్కు.. తెలంగాణలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు ఆహ్వానం




హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. దీనికోసం రేవంత్ ప్రభుత్వం.. అదేశించిన రీతిలో కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలకు అవకాశం లభించనుంది.. అయితే.. మిగతా..2లో

## కులగణనను నిర్వీర్యం చేసేందుకు

# బిఆర్ఎస్, బిజెపి కుట్రలు

### విపక్షనేతలకు సిఎం రేవంత్‌రెడ్డి సవాల్

తప్పుడు ప్రచారం చేయొద్దు

- బట్ట కాల్చి మీదేయడం సరైన పద్ధతి కాదు
- కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌లు జనాభా లెక్కల్లోనే లేరు
- కష్టపడి కులగణన చేసినా నన్ను విలన్ చేస్తున్నారు
- కులగణనను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కులాల వారీగా సమావేశాలు నిర్వహించాలి
- మార్చి 10లోగా తీర్మానాలు చేయాలి



కులగణనపై అనుమానాల నివృత్తి సమావేశంలో సిఎం

హైదరాబాద్ : కులగణన ప్రక్రియ ను నిర్వీర్యం చేసేలా బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కుట్ర పన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించా రు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే ప్రక్రియను ప్రతిపక్షాలు తప్పుపట్టడం ద్వారా మొ త్తం ఈ వ్యవస్థను కుప్పకూల్చాలన్న మిగతా..2లో

## యాదాద్రి మహా కుంభాభిషేకంలో రేవంత్ రెడ్డి దంపతులు..



2లో

- యాదాద్రిలో ఘనంగా మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు
- పంచకుండాత్మక మహా పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం దంపతులు
- పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేక పూజలు

## ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా అతిషి.. ఎంపిక చేసిన ఆప్





న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకురాలు, మాజీ సీఎం అతిషి ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. ఆప్ శాసనసభా పక్ష సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఒక మహిళ ఎంపిక కావడం ఇదే తొలిసారి. ఆదివారం ఆప్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. 22 మంది ఆప్ ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. ప్రతిపక్ష నాయకురాలిగా మిగతా..2లో

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం... ఇంకా బయటపడని ఆ ఎనిమిది మంది




- నిన్న ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 14వ కి.మీ వద్ద ప్రమాదం
- కూలిన టన్నెల్ పైకప్పు... చిక్కుకుపోయిన 8 మంది
- ముమ్మరంగా సహాయక చర్యలు... అయినా కనిపించని పురోగతి
- ఆ ఎనిమిది ఇంకా సజీవంగానే ఉన్నారా? అంటూ సందేహాలు

## త్వరలో భారత్‌పై ప్రతీకార సుంకాలు ట్రంప్ ప్రకటన




వాషింగ్టన్ డీసీ: భారత్, చైనా వంటి దేశాలపై త్వరలో ప్రతీకార సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. అమెరికా వస్తువులపై ఆ దేశాలు ఎంత సుంకాన్ని విధిస్తాయో తాము కూడా అంతే సుంకాన్ని విధిస్తామని ఆయన వెల్లడించారు. శుక్రవారం నాడిక్కడ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ త్వరలోనే తాము ప్రతీకార సుంకాలు విధిస్తామని చెప్పారు. ఆ దేశాలు తమపై సుంకాలు విధిస్తే తాము కూడా సుంకాలు విధిస్తామని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచం: కేటీఆర్




- రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందన్న కేటీఆర్
- సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినట్టుందని వ్యాఖ్యలు
- కేంద్రానికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మౌనంగానే ఉంటోందని ఆగ్రహం

## జనసేన శాసనసభాపక్ష సమావేశం నిర్వహించిన పవన్ కల్యాణ్

నేటిటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

సభలో అనుసరించాల్సిన విధివిధానాలపై పవన్ సమావేశం

హాజరైన జనసేన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, పవన్ కల్యాణ్ అధ్యక్షతన జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాన్ని జనసేన ఎమ్మెల్యేలకు పవన్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. జనసేన శాసనసభాపక్ష సమావేశంలో మంత్రి నాదెండ్ల స్వాగతోపన్యాసం చేశారు. సీనియర్ ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, మండలి బుద్ధ ప్రసాద్, మంత్రి దుర్గేష్ చట్ట సభల్లో తమ అనుభవాలు పంచుకున్నారు

# ఇద్దరి లక్ష్యం ఒక్కటే...

## కేసీఆర్, జగన్ కొత్త స్ట్రాటజీ - ఆపరేషన్ షురూ..!!

- ఇద్దరూ ఒకే రక మైన వ్యూహాలు అమలు చేస్తున్నారు
- ఒకే స్ట్రాటజీ అమలు చేస్తున్నారు టార్గెట్ ఫిక్స్ అయింది
- ఈ ఇద్దరి కొత్త వ్యూహాలు ఇప్పుడు రాజకీయంగా ఆసక్తిని పెంచుతున్నాయి
- ఇద్దరు మాజీ సీఎంలు కేసీఆర్ - జగన్ ఇద్దరూ దాదాపు ఒకే సమయంలో బయటకు
- ఇప్పుడు కేసీఆర్ - జగన్ ఇద్దరి లక్ష్యం తిరిగి అధికారం దక్కించుకోవటమే




అమరావతి : ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు. ఇద్దరూ దాదాపుగా ఒకే బాటలో పయనిస్తున్నారు. ఇద్దరూ ఒకే రక మైన వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇద్దరి లక్ష్యం ఒక్కటే. ఆ ఇద్దరే ఏపీ - తెలంగాణ మాజీ సీఎం లు జగన్ - కేసీఆర్. ఎన్నికల్లో ఓటమి తరువాత కేసీఆర్ ఫాం హౌస్.. జగన్ బెంగళూరు కు పరిమితి అయ్యారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం...
## ఇంకా బయటపడని ఆ ఎనిమిది మంది

హైదరాబాద్ : నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ పనుల్లో నిన్న ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. టన్నెల్ లోని 14వ కిలోమీటరు వద్ద పైకప్పు కూలిపోవడంతో 8 మంది చిక్కుకుపోయారు. వారిలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉండగా... వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సాయంత్రానికి కూడా, టన్నెల్ లో వారి పరిస్థితి ఏమిటన్నది తెలియరాలేదు. వారు సజీవంగానే ఉన్నారా? అనే సందేహాలు కూడా వెలువడుతున్నాయి. కాగా, టన్నెల్ లో 14వ కిలోమీటరు వద్ద 100 మీటర్ల మేర భారీగా బురద ఉన్నట్టు గుర్తించారు. టన్నెల్ లో బురదను దాటి వెళ్లేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. ఫిషింగ్ బోటు, టైర్లు, చెక్కబల్లలు వేసి... వాటి మీదుగా బురదను దాటి వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 100 మీటర్ల మేర ఉన్న బురదను దాటి వెళితేనే ప్రమాద స్థలికి చేరుకుంటారు. ఇప్పటివరకు సొరంగ మార్గంలో 13.5వ కిలోమీటరు వరకు రెస్క్యూ టీమ్ లు వెళ్లగలిగాయి. మరో అర కిలోమీటరు వెళ్లేందుకు మట్టి, నీరు, బురద అడ్డంకిగా మారాయి.

## త్వరలో భారత్‌పై
## ప్రతీకార సుంకాలు ట్రంప్ ప్రకటన

మొదటి పేజి తరువాయి

భారత్ లేదా చైనా తమ పట్ల ఏ విధంగా వ్యవహరిస్తున్నాయో తాము కూడా అ విధంగానే వారి పట్ల వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. గత వారం, భారత ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలకు ముందు భారతదేశ సుంకాల స్వరూపంపై ట్రంప్ వ్యాఖ్యానిస్తూ భారత్ అత్యధిక సుంకాలు విధిస్తోందని, అక్కడ వ్యాపారం చేయడం చాలా కష్టమని అన్నారు. ప్రధాని మోదీతో టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ సమావేశం కావడాన్ని గురించి ప్రశ్నించగా భారత్‌తో వ్యాపారం చేయాలని మస్క్ భావిస్తున్నట్టు ఉందన్నారు. భారత్‌లో అత్యధికంగా సుంకాలు ఉన్నాయని, ఓ కంపెనీని నడుపుతున్న మస్క్ భారత్‌లో వ్యాపారం చేయడం గురించి మోదీతో సమావేశమై ఉండవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. భారతదేశ గత వాణిజ్య విధానాలను ఆయన ప్రస్తావిస్తూ హార్లీ డేవిడ్‌సన్ మోటార్ సైకిళ్ల ఉదంతాన్ని గుర్తు చేశారు.

## ఇక కిక్కే కిక్కు..
## తెలంగాణలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు ఆహ్వానం

మొదటి పేజి తరువాయి

అనుమతులకు ముందు నాణ్యత, ప్రమాణాలపై సెల్ఫ్ సర్టిఫికేషన్ తీసుకోనుంది. ఆయా కంపెనీలు.. ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి ఆరోపణలు లేవని తెలుపుతూ దరఖాస్తుతో పాటు సెల్ఫ్ సర్టిఫికేషన్ జతపరచాలని టీజీబీసీఎల్ ప్రకటనలో తెలిపింది. అయితే.. నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వనున్నారు. ఇదిలాఉంటే.. గతంలో తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తులను అమ్మకోవడానికి టీజీ బీసీఎల్‌అనుమతులు ఇవ్వడం జరిగింది. అనుమతులు పొందిన సోమ్ డిస్టిలరీస్ పై పలు ఆరోపణలు రావడంతో ఈ కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది. సోమ్ డిస్టిలరీస్ పై వచ్చిన ఆరోపణలతో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం తెలిసిందే. కొత్తగా అనుమతులను ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వం టీజీబీసీఎల్ ను ఆదేశించింది. ఈ మేరకు బెవరీస్ కార్పోరేషన్ తెలంగాణలో టీజీబీసీఎల్ నందు రిజిస్టర్ కాని కొత్త సప్లయిర్స్ కు అనుమతులు ఇవ్వడానికి ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను పది రోజుల పాటు ఆన్‌లైన్‌లో పెట్టాలని నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులపై వచ్చే అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోనున్నారు. టీజీబీసీఎల్ లో రిజిస్టర్ కాబడి, సరఫరా చేస్తున్న సప్లయిర్స్ ప్రస్తుతం ఉన్న పద్ధతుల్లోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చు.. తెలంగాణ బెవరీస్ కార్పోరేషన్ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ.. కొత్త మద్యం బ్రాండ్లపై నిర్ణయం తీసుకోనున్నారు.

## ఢిల్లీ అసెంబ్లీలో
## ప్రతిపక్ష నాయకురాలిగా అతిషి.. ఎంపిక చేసిన ఆప్

మొదటి పేజి తరువాయి

అతిషి పేరును ఎమ్మెల్యే సంజీవ్ ఝా ప్రతిపాదించారు. ఢిల్లీ సీఎం రేఖ గుప్తాను ఎదుర్కోవడానికి బలమైన మహిళా నేతగా అతిషిని పేర్కొన్నారు. దీంతో ఆప్ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమెను ఎన్నుకున్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా తనను ఎన్నుకోవడం పట్ల అతిషి హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచినందుకు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, పార్టీ ఎమ్మెల్యేకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. 'బలమైన ప్రతిపక్షం ప్రజల గొంతును లేవనెత్తుతుంది. బీజేపీ ఇచ్చిన అన్ని వాగ్దానాలు నెరవేర్చేలా ఆప్ ప్రయత్నిస్తుంది' అని అన్నారు. మరోవైపు ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఎన్నికలు జరిగాయి. 48 స్థానాలను గెలుచుకున్న బీజేపీ దేశ రాజధానిలో తిరిగి అధికారంలోకి వచ్చింది. ఆప్ 22 సీట్లలో విజయం సాధించగా కాంగ్రెస్ ఒక్క స్థానంలో కూడా గెలువలేకపోయింది. సోమవారం నుంచి మూడు రోజులపాటు ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి.

## కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచం: కేటీఆర్

హైదరాబాద్ : కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచంలా నిలుస్తోందని అన్నారు. అమృత్ టెండర్లు మొదలు సివిల్ సప్లయిస్ స్కాం వరకు... కేంద్రం నిధులు పక్కదారి పట్టించినా కానీ బీజేపీ అతడ్ని కాపాడుతోందని ఆరోపించారు. సాక్ష్యాధారాలతో అనేక సార్లు కేంద్రానికి ఫిర్యాదు చేశామని, కేంద్రం మౌనంగానే ఉంటోందని కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రమాదంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం... మొన్నటి సుంకిశాల, నిన్నటి ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందనేది మిలియన్ డాలర్ వ్యవహారంలా మారిందని అన్నారు. సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినందునే... కేంద్రం ఆయనను కాపాడుతోందనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు.

## రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోంది: షర్మిల

మొదటి పేజి తరువాయి

ఎర్రబంగారం (మిర్చి) ఏడిపిస్తోందని, మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి కూడా రాక క్వింటాకు రూ.15 వేల నష్టంతో అమ్ముకుంటుంటే... అండగా నిలవాల్సిన కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతోందని మండిపడ్డారు. "మిర్చి రైతులకు రూ.11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్ధరించినట్టు కూటమి ప్రభుత్వం గప్పాలు కొడుతోంది. ఎకరాకు లక్షన్నర పెట్టుబడి పెడితే, ఆ లక్షన్నర కూడా రావడంలేదని రైతులు కంటతడి పెడుతున్నారు. కౌలు రైతుకు మరో రూ.50 వేలు అదనంగా నష్టం అంటూ అల్లాడుతున్నారు. రాష్ట్ర రైతులపై కేంద్రానికి నిజంగా ప్రేమే ఉంటే మిర్చి కనీస ధరను రూ.26 వేలుగా ప్రకటించాలి. లేకపోతే, మిర్చి రైతును ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి వెంటనే అమలు చేయాలి. కేంద్రం ఇచ్చే ధరకు తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా మిర్చి రైతుకు బోనస్ ప్రకటించాలి. ఓవైపు మిర్చి రైతు విలవిల్లాడుతుంటే, మరోవైపు టమాటా రైతులకు తీరని కష్టాలు వచ్చిపడ్డాయి. గిట్టుబాటు ధర లేక, కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాక రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో టమాటా కిలో రూ.15 పలుకుతుంటే... రైతుకు కిలో మీద మూడ్నాలుగు రూపాయలు కూడా రావడంలేదు. వెంటనే టమాటా రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలి. టమాటా ధరలు పడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలి" అంటూ షర్మిల డిమాండ్ చేశారు.

## యాదాద్రి మహా కుంభాభిషేకంలో
# రేవంత్ రెడ్డి దంపతులు..

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దంపతులు పంచకుండాత్మక మహా పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం అంతరాలయం మాడ వీధుల్లోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణమయ పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహస్వామి ఆలయంపై ఏర్పాటు చేసిన బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత ఆయన దివ్య విమాన స్వర్ణ గోపుర ఆవిష్కరణకు సంబంధించి 'పంచ కుండాత్మక మహా కుంభాభిషేక సంప్రోక్షణ' మహోత్సవాల్లో భాగంగా జరిగిన మహా పూర్ణాహుతిలో పాల్గొన్నారు. బంగారు విమాన గోపుర అవిష్కరణ తర్వాత రేవంత్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రేవంత్ దంపతులకు వేదపండితులు ఆశీర్వాదం ఇచ్చారు. కాగా, ఈ గోపురానికి స్వర్ణ తాపడం కోసం రూ.80 కోట్లు ఖర్చు అయినట్లు అధికారులు తెలిపారు.

# కులగణనను నిర్వీర్యం చేసేందుకు బిఆర్ఎస్, బిజెపి కుట్రలు

మొదటి పేజి తరువాయి




కుట్ర జరుగుతోందని ఆయన మండిపడ్డారు. దేశంలో జనగణన చేయాల్సి వస్తే బిజెపిలో ఆధిపత్యం వహిస్తున్న ఒక టి, రెండు పెద్ద సామాజిక వర్గాలకు ఇది తీవ్ర వి ఘాతం కలుగుతుందని, కాంగ్రెస్ చేసిన కులగణన సర్వేను బిజెపి తప్పుపట్టి ఈ లెక్కలే లేకుండా చేయాలని చూస్తోందని సిఎం ఆరోపించారు. బిసి జనాభాపై అభ్యంతరాలపై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన చేయాలని అప్పుడు తాము చేసిన లెక్కలు తప్పో ఒప్పో తెలుస్తుందని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. శనివారం 'బిసి కులగణనపై అనుమానాల నివృత్తి'పై హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో బిసి సంఘాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ సహా బిసి సంఘాల నేతలు హాజరయ్యారు.

కేంద్రమంత్రి బండి సంజయ్ ఎందుకు విమర్శిస్తారు.

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ గుజరాత్‌లో 70 శాతం ముస్లిం జాతులను బిసిల్లో చేర్చారని, ఈ విషయాన్ని తాము ఎక్కడా ప్రచారం చేసుకోలేదని, 2022లో నరేంద్ర మోడీ స్వయంగా ఈ విషయాన్ని చెప్పారని, తాము ముస్లింలను బిసిల్లో చూపితే కేంద్రమంత్రి బండి సంజయ్ ఎలా విమర్శిస్తారని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ చేస్తే ఒప్పు, మేం చేస్తే తప్పా..? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన నివేదికను ఒక్కసారి కోర్టులో ప్రవేశపెడితే ప్రతి రాష్ట్రంలో ఈ డిమాండ్ వస్తుందన్నారు. కేంద్రంలో ఎంత పెద్ద నాయకుడు ఉన్నా కులగణనకు ఎవరూ ప్రయత్నం చేయలేదని సిఎం తెలిపారు. సోనియాగాంధీ ఆదేశాలతో 2011లో వివరాలు సేకరించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన నివేదికను మోడీ సర్కార్ ఎందుకు బయటపెట్టలేదని సిఎం ప్రశ్నించారు. లెక్కలు తెలిస్తే వాటా అడుగుతారని బయటపెట్టలేదని ఆయన ఎద్దేవా చేశారు.

కెసిఆర్ చెప్పినవన్నీ కాకి లెక్కలే...

గతంలో కెసిఆర్ సమగ్ర కుటుంబ సర్వేచేపట్టి కాకి లెక్కలు చెప్పారని, ఆ సర్వేలో తప్పులున్నాయి కాబట్టే వివరాలు బయటపెట్టలేదని సిఎం రేవంత్ విమర్శించారు. తమ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే పకడ్బందీగా, పారద ర్శకంగా నిర్వహించామని ఆయన చెప్పారు. కులగణనకు ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించామన్నారు. ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని మాత్రమే నమోదు చేశామన్నారు. పారదర్శకంగా సర్వే చేస్తే తప్పని విమర్శలు చేస్తున్నారని, తమ లెక్కలు తప్పని చెప్పేవాళ్లు ఎక్కడైనా వెరిఫై చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. కెసిఆర్ బిసిల సంఖ్యకు తక్కువ చూపిస్తే తాము పెంచి చూపించామన్నారు. ఓసిల సంఖ్యను కెసిఆర్ తన సకలజనుల సర్వేలో 21శాతంగా చూపించారని వాస్తవానికి తాము చేపట్టిన సమగ్ర సర్వేలో వారు 17 శాతమే ఉన్నట్లుగా తేలిందని సిఎం అన్నారు. కెసిఆర్ సర్వేలో మైనార్టీలు ఎక్కడ ఉన్నారో చెప్పాలన్నారు. ఇంతకీ కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులు ఎందుకు వివరాలు ఇవ్వలేదని సిఎం రేవంత్ ప్రశ్నించారు. కెసిఆర్, కెటిఆర్, హరీశ్ రావులు జనాభా లెక్కల్లోనే లేరని ఆయన తెలిపారు. బిసిల లెక్క ఎంత, కెసిఆర్ సామాజిక వర్గం లెక్కలు ఎంతో తెలుస్తాయనే వారు సర్వేలో పాల్గొనడం లేదని ముఖ్యమంత్రి విమర్శించారు. ప్రభుత్వం చేసిన లెక్క తప్పు అనడం తప్ప కెసిఆర్, హరీశ్ రావు, కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎవరైనా ఒక్క సూచననైనా చేశారా? ఏ తప్పు లేదు కాబట్టే అబద్ధాలు చెబుతున్నారని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏదీ కూడా రాత్రికిరాత్రి జరిగిపోదు

రాహుల్ గాంధీ హామీ మేరకు సిఎంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని, దేశంలో ఏ సిఎం చేయలేని సాహసానికి పూనుకున్నానని సిఎం రేవంత్ పేర్కొన్నారు. ఏదీ కూడా రాత్రికిరాత్రి జరిగిపోదని, కులగణన ఎన్నో ఏళ్ల పోరాటమని ఆయన అన్నారు. ఎంతో మంది సిఎంలుగా పని చేసినా ఎవరికీ రానీ అవకాశం తనకు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో బిసి రిజర్వేషన్ల గురించి చర్చించాలంటే తెలంగాణ గురించి, రేవంత్ రెడ్డి గురించి చర్చించుకునే పరిస్థితి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని జారవిడుచుకుంటే చరిత్ర మిమ్మల్ని క్షమించదన్నారు. తాను రాజకీయ అజ్ఞానంతో మాట్లాడటం లేదని ఆయన తెలిపారు.

నాపై రాళ్లు రువ్వే ప్రయత్నం చేస్తున్నారు%ౌ.

కులగణన విషయంలో కొందరు అతి తెలివితో లేదా వారి గుర్తింపు కోసమో ఈ లెక్కలు తప్పు అనేలా మాట్లాడుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిలకు న్యాయం చేయాలని కులగణన సర్వేను ఏదో రకంగా పట్టాలెక్కించేం దుకు తల బద్దలుకొట్టుకుంటుంటే మళ్లీ తనపైనే రాళ్లు రువ్వే ప్రయత్నం చేస్తున్నారని సిఎం మండిపడ్డారు. కులగణన సర్వే చేయని వ్యక్తి ఫాంహౌస్‌లో హాయిగా పడుకున్నారని, ప్రస్తుతం ఆయనే మంచోడు అయ్యారని, బిసిలంటే లెక్కనే చేయని తండ్రి, కొడుకు, అల్లుడు మంచోళ్లు అయ్యారని సిఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ల సంఘాల మీటింగ్‌లు పెడితే మనోళ్లు వెళ్లి కూర్చుంటున్నారని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంత కష్టపడి కులగణన సర్వేచేసినా రేవంత్‌రెడ్డిని విలన్‌ను చేస్తున్నారన్నారు.

నన్నే తప్పుబడితే ఎలా%ౌ?

కులగణన వద్దు అనేవాళ్లు ఎలాగు విలన్లేనని, మీకోసం ప్రయత్నిస్తున్న తనను కూడా తప్పు పడితే నష్టం మీకా నాకా? అని సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మీరు అండగా నిలబడకపోతే ఎలా ఇది ముందుపడుతుందని సిఎం రేవంత్ నిలదీశారు. కులగణన సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ బిసి నేతలదేనని ఆయన స్పష్టం చేశారు. అంతా తానే చూసుకుంటానని అనుకోవడం సరికాదని, కులగణన లెక్కలు తప్పు అని విమర్శిస్తున్న వాళ్లకు ఎక్కడికక్కడ సమాధానం చెప్పాలని సిఎం రేవంత్ సూచించారు. బిసి లెక్కలకు చట్టబద్ధత కల్పించడంతో తన బాధ్యత అయిపోతుందని, అక్కడి నుంచి దీనిని ఎలా ముందుకు తీసుకువెళ్తారో మీ ఇష్టమని సిఎం రేవంత్ అన్నారు. బిసి నేతలు కులాల వారీగా సమావేశాలు పెట్టుకోవాలని యూనివర్సిటీల్లో మేధావులతో సెమినార్లు నిర్వహించాలని సిఎం సూచించారు. సామాజికవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి మార్చి 10 లోగా తీర్మానాలు చేయాలన్నారు. మీ ఐకమత్యాన్ని చాటాలని, అప్పుడే మీకు రాజకీయంగా, విద్య ఉద్యోగాల పరంగా ప్రయోజనం ఉంటుందని, బలహీన వర్గాలకు కులగణన నివేదికనే బైబిల్, ఇదే భగవద్గీత, ఇదే ఖురాన్ అని సిఎం రేవంత్ పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత బిసిలదే

బిసిల లెక్క తేలితే నష్టపోయే రాజకీయ శక్తులే దీనిని వ్యతిరేకిస్తున్నాయని సిఎం రేవంత్ విమర్శించారు. తప్పుడు లెక్కలు అని ముద్రవేసి బిసిలకు చారిత్రక ద్రోహం చేసే కుట్ర చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కులగణన బిసిలకు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆస్తి అని, ఈ ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత బిసిలదేనని ఆయన స్పష్టం చేశారు. ఇక రాజకీయ ప్రేరేపితానికి లోనైతే బిసిలు శాశ్వతంగా నష్టపోతారని, బిసిలు దీనిని పట్టించుకోకపోతే ఈ లెక్కలు పట్టాలెక్కవని, కుట్రలను ఛేదించకపోతే బిసిలు శాశ్వతంగా నష్టపోతారని సిఎం రేవంత్ తెలిపారు. మంచి చేసిన నన్నే రాళ్లతో కొడదామనుకుంటే నష్టపోయేది బిసిలేనని ఆయన అన్నారు. కులగణనను వ్యతిరేకిస్తున్న వాడిని వదిలేసి బిసి లెక్కలు తేల్చిన తమపై ఆరోపణలు చేస్తే కూర్చున్న కొమ్మను నరుక్కున్నట్టేనని సిఎం రేవంత్ హితవు పలికారు. ఈ లెక్కలకు చట్టబద్ధత కల్పిస్తామని సిఎం రేవంత్ హామీ ఇచ్చారు. బిసిల కోసం తన శక్తి మేరకు సాహసం చేశానని, దీనిని సొంతం చేసుకోవాల్సిన బాధ్యత బిసిలదేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## బాగేశ్వర్ ధామ్ క్యాన్సర్ ఆస్పత్రికి ప్రధాని మోదీ శంకుస్థాపన..

మొదటి పేజి తరువాయి

ఇక్కడి నుండి ప్రధాని మోదీ నేరుగా వేదికపైకి చేరుకున్నారు. ఇక్కడ పండిట్ ధీరేంద్ర శాస్త్రి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. దీని తరువాత, ప్రధాని మోదీ బటన్‌ను నొక్కడం ద్వారా 'బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్' శంకుస్థాపన చేశారు. రూ. 252 కోట్ల వ్యయంతో క్యాన్సర్ ఆస్పత్రిని నిర్మిస్తున్నారు. ఈ ఆస్పత్రితో ఏడు జిల్లాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన తర్వాత ప్రధాని మోదీ ఇక్కడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బుందేల్‌ఖండి భాషలో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మహాకుంభ్‌పై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు మోదీ. మహాకుంభ్ యువతకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. కోట్లాదిమంది కుంభమేళాలో పుణ్యస్నానాలు చేశారన్నారు. కొందరు హిందూ ధర్మాన్ని అవమానించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు "ఈ రోజుల్లో మతాన్ని ఎగతాళి చేసే నాయకుల గుంపు ఒకటి ఉంది" అని ప్రధాని అన్నారు. "వారు హిందువుల విశ్వాసాన్ని ద్వేషించే వ్యక్తులు. వారు మన నమ్మకాలు, సంస్కృతి, దేవాలయాలపై దాడి చేస్తారు. మన పండుగలు, సంప్రదాయాలను దుర్వినియోగం చేస్తారు. జాగ్రత్తగా ఉండండి" అంటూ ప్రధాని మోదీ పిలుపునిచ్చారు 'ధీరేంద్ర శాస్త్రి ప్రజలకు అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. ఐక్యత మంత్రాన్ని కూడా ఇస్తున్నారు. ఈ క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించే బాధ్యత తీసుకున్నారు. ఇక నుంచి బాగేశ్వర్ ధామ్‌లో, భజన, ఆహారం, ఆరోగ్యకరమైన జీవితం, ఆశీర్వాదాలు లభిస్తాయి. దీన్ని సంకల్పించిన ధీరేంద్ర శాస్త్రిని అభినందిస్తున్నానని ప్రధాని అన్నారు. హనుమంతుని ఆశీస్సులతో, ఈ విశ్వాస కేంద్రం ఇప్పుడు ఆరోగ్య కేంద్రంగా మారబోతోంది. ఇక్కడ బాగేశ్వర్ ధామ్ క్యాన్సర్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్న ప్రధాని, ఈ సంస్థ 10 ఎకరాల్లో నిర్మించబడుతుందిబీ మొదటి దశలోనే ఇది 100 పడకల సౌకర్యాన్ని కలిగి ఉంటుందన్నారు. దీని వల్ల బుందేల్‌ఖండ్ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇదిలావుంటే, బాగేశ్వర్ ధామ్ ఈ కొత్త క్యాన్సర్ ఆసుపత్రిని రూ. 252 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. 2.37 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ఆసుపత్రి, సమీపంలోని ఏడు జిల్లాల నుండి క్యాన్సర్ రోగులకు, ఇతర వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ భవనం సహజ కాంతి, కాలుష్య రహితంగా ఉంటుంది. దాని ఆకారం పిరమిడ్ లాగా ఉంటుంది. గ్రౌండ్ ఫ్లోర్ 4,124 చదరపు మీటర్లలో నిర్మిస్తున్నారు. పై అంతస్తు 816 చదరపు మీటర్లలో ఉంటుంది.ద

## ఇద్దరి లక్ష్యం ఒక్కటే...

మొదటి పేజి తరువాయి



ఇప్పుడు ఇద్దరూ తిరిగి యాక్టివ్ అయ్యారు. ఒకే స్ట్రాటజీ అమలు చేస్తున్నారు. టార్గెట్ ఫిక్స్ అయింది. ఈ ఇద్దరి కొత్త వ్యూహాలు ఇప్పుడు రాజకీయంగా ఆసక్తిని పెంచుతున్నాయి.

ఇద్దరూ ఒకే అజెండా

ఇద్దరు మాజీ సీఎంలు కేసీఆర్ – జగన్ ఇద్దరూ దాదాపు ఒకే సమయంలో బయటకు వచ్చారు. 2023 ఎన్నికల్లో ఓటమి తరువాత కేసీఆర్ ఫాం హౌస్ లోనే ఉంటున్నారు. ఏడు నెలల తరువాత ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి వ్యాఖ్యలు చేసారు. తిరిగి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసారు. తాను అంతా గంభీరంగా చూస్తున్నానంటూ పార్టీ నేతలకు చెప్పుకొచ్చారు. ఇక జనంలోకి వెళ్లేందుకు కేసీఆర్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ ద్వారా తన కార్యాచరణ ప్రకటించనున్నారు.

అసెంబ్లీకి దూరంగా

ఏపీలో జగన్ ఇదే సమయంలో బయటకు వచ్చారు. మిర్చి రైతుల పరామర్శ ద్వారా ఎన్నికల్లో ఓటమి తరువాత తొలి పర్యటన చేసారు. ప్రతిపక్షంలో ఉన్న ఏకైక పార్టీ నేతగా తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే కారణంగా అసెంబ్లీకి దూరంగా ఉంటున్నారు. ఈ సారి బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యే అవకాశం లేదు. అటు కేసీఆర్ కు హోదా ఉన్నా.. అసెంబ్లీకి వెళ్లటం లేదు. ఉగాది నుంచి జగన్ పార్టీ కేడర్ – ప్రజలతో మమేకం అయ్యేలా కొత్త కార్యాచరణ ఖరారు చేస్తున్నారు. అనంతపురం నుంచి జిల్లాల పర్యటనలను ప్రారంభించాలని డిసైడ్ అయ్యారు. ప్రభుత్వం ఈ నెల 28న ప్రవేశ పెట్టే బడ్జెట్ ఏపీ రాజకీయాల్లో కీలకం కానుంది.

ఇద్దరి టార్గెట్

ఇప్పుడు కేసీఆర్ – జగన్ ఇద్దరి లక్ష్యం తిరిగి అధికారం దక్కించుకోవటమే. ఇద్దరూ తమ రాష్ట్రాల్లో ప్రభుత్వాల పైన వ్యతిరేకత గురించి ప్రస్తావన చేస్తున్నారు. ముఖ్యమంత్రులుగా ఉన్న సమయం లో ఇద్దరూ ఐక్యంగా ఉన్నారు. కేసీఆర్ తో ఇప్పటికీ జగన్ కు సత్సంబంధాలు కొనసాగుతున్నాయి. చంద్రబాబు టీడీపీని తిరిగి తెలంగాణలో బలోపేతం చేసే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. బీజేపీ నాయకత్వం తెలుగు రాష్ట్రాల్లో చేసే రాజకీయం ఈ ఇద్దరి పైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో, ఢిల్లీ సమీకరణాలను గమనిస్తూ.. తమ రాష్ట్రాల్లో మారుతున్న లెక్కలకు అనుగుణంగా ఈ ఇద్దరు మాజీ సీఎంలు.. కొత్త స్ట్రాటజీలతో తమ ఇద్దరి కామన్ టార్గెట్ అయిన అధికారం కోసం రానున్న రోజుల్లో ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తారనేది ఆసక్తిగా మారుతోంది.

## నిస మనస్తత్వాలు...
## కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్

మొదటి పేజి తరువాయి

ప్రజల మధ్య చీలికలు తీసుకురావడమే వారి పని... మన దేశాన్ని కుంగదీసేందుకు అనేక విదేశీ శక్తులు ప్రయత్నిస్తున్నాయంటే... ఇలాంటి వారు అండగా ఉండడం వల్లే అంటూ మోదీ విమర్శించారు. మహా కుంభమేళా వంటి భారీ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేయడంలో ఆశ్చర్యమేమీ లేదని... ఐక్యతా చిహ్నంగా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని మోదీ వివరించారు. మధ్యప్రదేశ్ లోని భాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు
# సర్వం సిద్ధమైంది...

మొదటి పేజి తరువాయి




యదుతుంది. సభ వాయిదా పడిన తర్వాత బీఏసీ సమావేశంలో ఎన్ని రోజులపాటు సమావేశాలు నిర్వహించాలి..? ఏ రోజు ఏ అంశంపై చర్చించాలి..? అనే ఎజెండాను ఖరారు చేస్తారు. మొత్తం రెండు లేదా మూడు వారాల పాటు సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే అని పట్టుబట్టే అవకాశాలున్నాయి. . ప్రతిపక్షంలో ఉన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాసమస్యలపై గొంతువిప్పేది తాము మాత్రమే కాబట్టి.. ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా కోరుతూ ఇప్పటికే హైకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని స్పీకర్‌ను హైకోర్టు కోరినా.. ఇప్పటివరకూ తన అభిప్రాయాన్ని చెప్పలేదు. ఈ క్రమంలో ప్రతిపక్ష హోదాపై మళ్లీ రాజకీయాలు వేడెక్కాయి.. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం అవమానిస్తోందని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు అసెంబ్లీకి వెళ్ళాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఎవరికో భయపడి అసెంబ్లీకి వెళ్లడంలేదని.. ప్రజా సమస్యలపై పోరాడేందుకు వెళ్తున్నామన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా.. కూటమి ప్రభుత్వం అవమానిస్తోందని ఆరోపించారు. జగన్‌కు సరైన భద్రత కూడా ఇవ్వడంలేదని.. దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు వైవీ సుబ్బారెడ్డి..

### అసెంబ్లీ ప్రాంగణంలో కట్టుదిట్టంగా నిబంధనలు అమలు

మరోవైపు అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రాంగణంలో నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. పాసులు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించనున్నారు. మండలి ఛైర్మన్, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంకు మాత్రమే అసెంబ్లీ గేట్ 1 నుంచి అనుమతి ఉంటుంది. గేట్ 2 నుంచి మంత్రులకు మాత్రమే అనుమతి ఇస్తారు. గేట్ 4 నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే అనుమతిస్తూ బులెటిన్ జా బులెరీ చేశారు. మండలి ఛైర్మన్, స్పీకర్, ముఖ్యమంత్రులు వచ్చి వెళ్లే కారిడార్‌లోకి ఇతరులెవరికీ అనుమతి లేదని స్పష్టం చేశారు. మంత్రులు, సభ్యుల వ్యక్తిగత సహాయకులను అవసరం మేరకు మాత్రమే అనుమతిస్తామని.. ఇతరులకు అనుమతి లేదన్నారు. శాసనసభ పరిసరాల్లో సమావేశాలు, ప్రదర్శనలు, ధర్నాలు, బైఠాయింపులు పూర్తిగా నిషేధించారు. అయితే ఇదంతా జగన్ వస్తున్నందుకే అంటూ వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు.

# దాతలకు మరియు భక్తాదులందరికీ కృతజ్ఞతలు



శింగనమల నియోజకవర్గం / నార్పల ఫిబ్రవరి 23( జనం న్యూస్) మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ తిక్కయ్య స్వామి ఆశ్రమంలో వెలసిన శ్రీ చక్ర శ్రీనివాస దేవాలయం నిర్మించబడి 2025 సంవత్సరం మాఘమాసంనకు ( ఫిబ్రవరి) ఆరు సంవత్సరములు పూర్తి కాబడి ఏడవ సంవత్సరం లోనికి అడుగుపెట్టినది. ఈ ఆలయ నిర్మాణమునకు ఎంతగానో కృషిచేసిన శ్రీకేశవులు శ్రీ శేషసింద స్వాముల వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే ఆలయ నిర్మాణమునకు విరాళాలు ఇచ్చిన దాతలందరికీ, ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామ పెద్దలకు మరియు భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా శ్రీ చక్ర శ్రీనివాసుని ఆలయములో సేవలందిస్తున్న సేవక బృందం సేవలు మరవలేనిది. వీరి సేవల వలన, ఆలయ కమిటీ సభ్యుల సహకారం వలన మరియు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి (శ్రీనివాసచిన్నపిల్లల హాస్పిటల్) విరివిగా దానాలు చేసిన, చేస్తున్నటువంటి వారికి కృతజ్ఞతలను తెలియజేస్తూ... మునుముందు ఈ ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని, స్వామివారి ఆలయం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ, ఆలయ ప్రాముఖ్యత గురించి జిల్లా వ్యాప్తం కావాలని కోరుకుంటూ మరొకసారి ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామ పెద్దలకు, దాతలకు, సేవకులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ఆలయ పురోహితులు మాదుగుల రఘునాథ శర్మ కృతజ్ఞతలను తెలియజేసారు.

## ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్ 2003 బ్యాచ్ రీయూనియన్

## ఐఎఫ్‌హెచ్‌ఈ క్యాంపస్, శంకర్‌పల్లి, హైదరాబాద్‌లో

# ఘనంగా నిర్వహించిన వేడుక



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ):శంకరపల్లి ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్ (ఐబీఎస్) 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల రీయూనియన్ ఆదివారం ఇక్ఫాయ్ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతదేశంలోని 15 రాష్ట్రాలతో పాటు యుఎస్, యుకె, సింగపూర్, దుబాయ్ వంటి అంతర్జాతీయ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 100 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుతం వీరు గ్లోబల్ కార్పొరేట్ కంపెనీలలో ప్రముఖ పదవులను అధిరోహించడంతో పాటు, కొందరు సక్సెస్‌ఫుల్ ఎంట్రప్రెన్యూర్లుగా





ఎదిగారు. ఈ వేడుకకు ఇక్ఫాయ్ రిజిస్ట్రార్ డా. ఎస్. విజయలక్ష్మి, ఏఆర్ సి డీన్ ప్రొఫెసర్ జి.కె. శ్రీకాంత్, డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎస్. వేణుగోపాల్ రావు, డీన్ ప్రొఫెసర్ డి. సతీష్, ఎస్ఎస్ డి జాయింట్ రిజిస్ట్రార్ మధుసూదన్ రావు అథితులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిలబెట్టిన ముఖ్యాంశం ప్రఖ్యాత పూర్వ విద్యార్థులు డా. మహేష్ భాంగ్రియా, ఉపేంద్ర ధర్మాధికారి లాంచ్ చేసిన రెండు పుస్తకాలు. డా. భాంగ్రియా తన పుస్తకం 'కార్పోరేట్ అడ్వెంచర్స్' ను ఆవిష్కరించగా, ఉపేంద్ర ధర్మాధికారి 'ది ప్రిన్సెస్ ఇన్ బ్లాక్' అనే పుస్తకాన్ని విడుదల చేశారు. పూర్వ విద్యార్థులు విశ్వవిద్యాలయాన్ని భవిష్యత్తులో కూడా మద్దతుగా నిలిచే విధంగా తమ నిబద్ధతను మరింత బలంగా వ్యక్తీకరించారు. 2003 బ్యాచ్ విజయగాథను, ప్రపంచవ్యాప్త ప్రభావాన్ని ప్రతిబింబించిన ఈ కార్యక్రమం అందరికీ మధుర జ్ఞాపకంగా నిలిపింది.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న వైయస్ఆర్ సీపీ నాయకులు



గుడిబండ (జనం రిపోర్టర్ ):మడకశిర పట్టణం లోని టీటీడీ కల్యాణ మంటపంలో మడకశిర మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ నరసమ్మ తనయుడు జయరాజు మంజుళ వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి గుడిబండ సర్పంచ్ జి బి కర్ణాకర్ గౌడ్, జె సి ఎస్ కన్వీనర్ కె శివకుమారు,ఎంపిటిసి పాతలింగప్ప,మాజీ ఎంపీటీసీ రమేష్ ,పి ఎన్ మంజు ,ఈడిగ మంజన్న, ఈరన్న , హిరేతుర్పి మాలింగప్ప బన్నీ బాయ్ పాల్గొని నూతన దంపతుల ఆశీర్వదించారు

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



మడకశిర (జనం రిపోర్టర్ ):మడకశిర పట్టణంలో టిటిడి కళ్యాణ మండపంలో వైఎస్ఆర్సిపి మున్సిపల్ చైర్మన్ లక్ష్మి నరసమ్మ కుమారుడు జయరాజ్ మంజుల వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం యం.రాయపురం సర్పంచ్ కుమారుడు తుమకూరు జిల్లా శిరా శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు వారితో పాటు ఎంపీపీ కవిత సత్యనారాయణ, సర్పంచ్ రంగనాథ్ ,జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్,పంచాయతీ రాజ్ జిల్లా సెక్రటరీ ఆంజనేయులు, జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ రాజశేఖర్, రవి, అంజలి,తదితరులు పాల్గొన్నారు

# వేలేరుపాడులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం



వేలేరుపాడు(జనం రిపోర్టర్ ): .22.02.2025 మరియు 23.02.2025న ప్రభుత్వం వారు చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున తాట్కూరుగొమ్ము గ్రాపంచాయితీ పరిధిలో గల భూదేవిపేట గ్రామం లో జరిగిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం లో ఈ వో పి ఆర్ అండ్ ఆర్ డి వారు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు, పారిశుధ్య కార్మికులు రోడ్డు పక్కన ఉన్న చెత్తను తీసివేయడం జరిగింది...

## నార్పల భారతీయ

# జనతా పార్టీ కార్యాలయం లో మన్ కీ బాత్ కార్యక్రమం..



నార్పల(జనం రిపోర్టర్ ): మండల బీజేపీ ఆధ్వర్యంలో మోదీ , ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన్ కీ బాత్ కార్యక్రమం నార్పల మండలం బూత్ అధ్యక్షులు తో వీక్షించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కొనకొండ్లరాజేష్ అన్న , మాట్లాడుతు నరేంద్ర మోదీ గారు మాట్లాడిన



మాటలు వివరించి విద్యార్థులు అందరు పరీక్ష పే చర్చ కార్యక్రమం చూడాలి పరీక్ష రాసేటపుడు టెన్షన్ లేకుండా ఉండాలి అప్పుడే పరీక్ష లు సులభంగా రాయవచ్చు అని కొన్ని సూచనలు తెలియచేసారు ఈ కార్యక్రమం లో నార్పల మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, దామోదర్, కాశీ విశ్వనాథ్, పుట్లూరు మండల అధ్యక్షులు సుబ్బారాయుడు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు..

# ముస్లింల పట్ల తీరు మారని బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించిన పట్టణ ముస్లిం జేఏసీ



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ముస్లింల పట్ల కేంద్ర మంత్రి బండి సంజ య్ తన తీరు మార్చుకోవాలని ముస్లిం జేఏసీ అధ్యక్షులు అయుబుఖాన్ హెచ్చరించారు. ఆదివారం అమరచింతలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనలో ముస్లిం మైనార్టీలకు బీసీల లో చేర్చవద్దని అనడం తగదని అన్నారు. 2016లో జస్టిస్ సచార్, జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. జస్టిస్ సచార్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు ముస్లింలలో విద్య ,ఆర్థిక, ఉద్యోగ, సామాజిక, రాజకీయ రంగాలలో ముస్లింలు అందరికంటే ఇక పేదరికంలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ను ముస్లింలను బీసీ లో చేరిస్తే పార్లమెంట్లో బిల్లును అడ్డుకుంటామని బిజెపి ఎంపి బండి సంజయ్ అనడం అతనికి ముస్లింల పట్ల ఉన్న వ్యతిరేకత తెలుస్తుందన్నారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం జేఏసీ నాయకులు తౌఫిక్ ,నబి, పాషా,దస్తగీర్, నిసార్,తౌ పీక్, ఫయాజ్ , తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సేవలు అభినందనీయం



వేటపాలెం (జనం రిపోర్టర్ ): ప్రజలకు ఉచిత సేవలు అందజేయడం అభినందనీయమని పందిళ్ళపల్లి టిడిపి నాయకులు ఏరాసు బసవేశ్వర రావు అన్నారు. ఆదివారం పంది ల్లపల్లిలో మధుమేహ వ్యాధిగ్రస్తులకు, ప్రమాదాలలో గాయాలు తగిలిన వారికి కట్లు కట్టి వారికి ఉపశమనం కలగజేస్తూ ఉచిత సేవలు అందజేస్తున్న పమిడాల సుబ్బారావు పిలియాస్ షారుక్ ఖాన్ కు కట్లు కట్టేందుకు ఉపయోగపడే మెటీరియల్ మందులు ఉచితంగా అందజేసి సుబ్బారావు ఆమె చేసే ఉచిత సేవలకు తోడ్పాటు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంతోమంది ఈ పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత సేవలు అందించి ఉపశమనం కలగచేయు చున్నా సుబ్బారావు ను అభినందించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రామచంద్రయ్య, తదితరులు ఉన్నారు.

# కడప నగరంలో జరుగుతున్నటువంటి

## ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభ లో

## రెండో రోజు అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



పుట్లూరు(జనం రిపోర్టర్ ):ప్రతినిధులుగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున ,తో పాటు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి చెన్నప్ప యాదవ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు యాదవ్ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు కౌలు జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లపాళ్ల రామకృష్ణ , రైతు సంఘం నాయకులు నరసింహుడు తదితరులు పాల్గొన్నారు విషయం ఈ మహా సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరయ్య అధ్యక్షతన వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలిండియా రైతు సంఘం కార్యదర్శి రావులు వెంకయ్య గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి ప్రసాద్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.కాటమయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జములయ్య, సమక్షంలో



మహా సభలు విజయవంతంగా జరిగాయి అంశం కరువు పీడిత రాయలసీమ నీటి అవసరాలు ప్రాజెక్టుల పూర్తికి నిధులు,నికర జలాల ఆవశ్యకత,అంత: రాష్ట్ర నీటి వివాదాలు పాలక ప్రభుత్వాల వైఖరి- పరిష్కార మార్గాలు - భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ లపైన ,ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందాలనే ఉద్దేశం తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతన్నా మీ వెంటే మేమంతా అంటూ రైతాంగ రక్షణకై సాగినట్టు వంటి ఈ మహాసభలు కడప నగరంలో విజయవంతంగా జరిగాయి ఈ మహాసభలలో అనంతపురం జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వీటి. రామాంజనేయులు, మరియు నీళ్ళ పాలరామకృష్ణ లను ఈసందర్భంగా ఎంపిక చేయడం జరిగినది ఇట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

# శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై న్యాయ విచారణ జరిపించాలి

## పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):శ్రీ చైతన్య విద్య సంస్థల్లో జరుగుతున్న విద్యార్థుల మరణాలపై ప్రభుత్వం వెంటనే న్యాయ విచారణ చేపట్టాలని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆ సంస్థల్లో జరుగుతున్న మరణాలపై విచారణ చేపట్టివిద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని విద్యార్థుల ప్రాణాలు కారకులైన శ్రీ చైతన్య యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.శ్రీ చైతన్య విద్య సంస్థలలో మరణించిన విద్యార్థుల మృతి పట్ల న్యాయ విచారణ జరిపించాలని, శ్రీ చైతన్య విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేయాలి.విద్యార్థి చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఇవ్వాలి ఆ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.అనుమతులు లేకుండా నడిపిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిబోయే బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం చేయాలి.డి టెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలి. నూతన విద్యా విధానం 2020 ని వ్యతిరేకించాలని పలు డిమాండ్లను ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశారు.ఈ కార్యక్రమంలో దీవెన్ కుమార్, సాయికుమార్,శివ, రాఘవేంద్ర, అనిల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# లాంచిలను ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ ను కలిసిన బీజేపీ నాయకులు

## కుమారస్వామి గుడికి వెళ్ళుటకు లాంచిలను ఏర్పాటు చేయండి : కుక్కునూరు, దాచారం ప్రజలు,బీజేపీ నాయకులు





కుక్కునూరు :ఫిబ్రవరి 23 (జనం రిపోర్టర్ ): ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ శ్రీ శ్రీ సుబ్రమణ్యశ్వర స్వామి ( గొమ్ము గూడెం కుమార స్వామి) దేవాలయానికి ప్రతి శివరాత్రికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యి తమ మొక్కులను తీర్చు కుంటూ ఉంటారని,కానీ ఈ యొక్క దేవాలయం కుక్కునూరు మండలం దాచారం గ్రామానికి గోదావరి ఒడ్డున అవతల కూనవరం మండలంలో ఉండటం వల్లన, కుకునూరు, వేలేరుపాడు, తెలంగాణ రాష్ట్రమైన అశ్వారావుపేట, భూర్గంపాడు మండలాల నుంచి వచ్చే భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని అవతలకు దాటడానికి పడవలు, లాంచీలు లేవని ఈసారి భక్తులకు ఇబ్బంది కలగకుండా లాంచిలను ఏర్పాటు చేయాలనీ కుక్కునూరు, దాచారం పంచాయతీ ప్రజల తరపున బీజేపీ నాయకులు జిల్లా కలెక్టర్ను కలిసి వినతి పత్రం అందించారు, మరియు కుక్కునూరు మండల తహసీల్దార్, ఎం పి డి ఒ కి కూడా వినతి పత్రం అందించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు కుంజా, వెంకట నరసయ్య, తూము, వెంకరేశ్వరరావు, బొల్లు, రాము,దుద్దుకూరి, కృష్ణర్జునరావు, కోమళ్ళ,భీష్మచారి, నరేష్,నాగేశ్వరరావు మొదలైన వారు పాల్గొన్నారు

# "ప్లాస్టిక్ నండి, పర్యావరణాన్ని కాపాడండి"




బాపట్ల :-(జనం రిపోర్టర్ ):ప్లాస్టిక్ వద్దా నండి పర్యావరణని కాపాడండి....బాపట్ల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో"ప్లాస్టిక్ వద్దనండి, పర్యావరణాన్ని కాపాడండి"అనే నినాదంతో ప్లాస్టిక్ రైత సమాజ స్థాపన కోసం ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ర్యాలీని బాపట్ల పట్నంలోని సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం జండా ఊపి ర్యాలీని ప్రారంభించినారు.మీరు గమనించారా మన జీవితాన్ని ప్లాస్టిక్ ఎలా ఆక్రమించిందో, మీ కూరగాయలు పూలు పళ్ళు ఉప్పులు పప్పులు పెరుగు పాలు బట్టలు మందులు అన్ని ప్లాస్టిక్ లో వస్తున్నాయి చుట్టూ ఒక సారి పరికించి చూడండి మీ ఇల్లు వాకిలి మీ ఇంటి ముందు రోడ్డు మీద చెత్త మీ పారని మురుగుకాలువ అంతా ప్లాస్టిక్ మయం. ఇది మనకు తేలికగా కనిపిస్తున్న ఆక్రమణ , కనిపించని ఆక్రమణ చాలా ఉంది. అందువలన ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను ఉపయోగించి ప్లాస్టిక్ సంచులను (అనగా కవర్లను) ఉపయోగించవద్దని పిలుపునిచ్చినారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ శరత్ బోస్ మాట్లాడుతూ,మనం పారేసిన ప్లాస్టిక్ నుండి సూర్య రశ్మి మూలన మరియు ఇతర రసాయనిక ప్రక్రియల మూలంగా బిస్ఫెనాల్స్, థాలేట్స్ వంటి రసాయనాలు బయటికి వచ్చి మనుషులు జంతువుల శరీరాల్లో చేరి హార్మోన్ల సమతుల్యత ని దెబ్బ కొట్టి పిల్లలు పుట్టక పోవటం ,ఊబకాయం, మెటబాలిక్ జబ్బులు అంటే మధుమేహం, రక్తపోటు మరియు క్యాన్సర్ల కు కారణ మవుతున్నాయ్, ఈ ప్లాస్టిక్స్ క్రమేణా విచ్ఛిత్తి చెంది కంటికి కనపడని సైజ్ లో అంటే మైక్రోప్లాస్టిక్స్ గా మన రక్తం లోకి ప్రవేశించి రక రకాల జబ్బులకు కారణమవుతున్నాయి. అందువలన ప్రతి ఒక్కరూ అవగాహనతో ప్లాస్టిక్ ను వినియోగించుకోకుండా ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం కృషి చేయాలని కోరినారు.మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మనం చెత్తతో మూట కట్టి పారవేసిన ప్లాస్టిక్ సంచులను ఆహారమనుకొని తిని ఆవులు గేదెలు వంటి మూగ జీవిలు వాటి ప్రేగులకు అడ్డుపడటం మూలాన జబ్బులబారిన పడుతున్నాయి .చచ్చి పోవుచున్నాయి. మురుగు కాలువలు నిండి పోయి నీటి ప్రవాహాన్ని తగ్గించి దోమలు ఈగలు మరియు దుర్గంధం వ్యాప్తికి దోహద పడుతున్నాయి, కాలువల నుంచి సముద్రం లోకి ప్రవేశించి సముద్ర జీవుల్ని నాశనం చేస్తున్నాయి, పారవేసిన ప్లాస్టిక్ తాళ్ళ వలల్లో ఇరుక్కుని తిమింగలాలు వంటి పెద్ద పెద్ద జంతువులు సహితం నాశనమవుతున్నాయి. పరిస్థితి చివరికి జీవ జాతి మనుగడను దెబ్బ కొట్టేంతగా పరిణమించింది, మనం చేజేతులా తెచ్చుకున్న సమస్యను పరిస్థితి చేజారే లోపల మనమే పరిష్కరించుకోవాలి అని తెలియపరుస్తూ ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను ఉపయోగించాలని కోరినారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మరియు మానవతా జాయింట్ సెక్రెటరీ కోలా పద్మజ మాట్లాడుతూప్లాస్టిక్ వద్దనండి పర్యావరణను కాపాడండి ,జీవకోటిని రక్షించండి, విద్యార్థులు తల్లిదండ్రులు మంచి అవగాహనతో ప్లాస్టిక్ వస్తువులను ముఖ్యంగా వాటర్ గ్లాస్ లను టీ కప్పులను భోజనాలు చేసే విస్తర్ల సైతం విస్మరించి గుడ్డ సంచులను కాగితపు గ్లాసులను కప్పులను ఉపయోగించుకోవాలని విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరినారు. ర్యాలీ ప్రధాన వీధుల గుండా ఆంజనేయ స్వామి గుడి స్టేట్ బ్యాంకు రోడ్డు గడియార స్తంభం జి బి సి రోడ్డు మీదగా ఎమ్మార్వో కార్యాలయం వద్ద చేరుకున్నది.పై కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షులు ఎం. సుబ్బారావు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ ఎం ప్రసన్నాంజనేయులు, సభ్యులు గురజాల శ్రీనివాసరావు డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ జి శాంతారామ్, హరిప్రసాద్, రఘురాం బి. అనంత కుమారి, మహిళా సమాఖ్య సెక్రెటరీ ప్రసన్న లక్ష్మి, మంజులత, కన్యాకుమారి, ట్రెజరర్ కేశవులు, వాసుదేవరావు, సూరిబాబు, జి వెంకటేశ్వర్లు బి. వంశీ దీపక్, ఏ .రవికుమార్ కే రవీంద్ర పాల్గొన్నారు. పట్టణంలోని అగ్రికల్చర్ కాలేజీ, సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల, ఏవివి ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, ఫుడ్స్ ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్సిసి ,ఎన్ఎస్ఎస్, మున్సిపల్ సిబ్బంది, పోలీసు వారు పాల్గొన్నారు.

# కరువు పీడిత రాయలసీమ నీటి అవసరాలు ,ప్రాజెక్టుల పూర్తికి నిధులు,నికర జలాల ఆవశ్యకత






సింగనమల(జనం రిపోర్టర్ ):,అంత: రాష్ట్ర నీటి వివాదాలు ,పాలక ప్రభుత్వాల వైఖరి- పరిష్కార మార్గాలు - భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ లపైన ,ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందాలనే ఉద్దేశం కడపనగరములో నిహారితపంక్షన్ హాలునందు రెండు రోజులుపాటుఆంధ్రప్రదేశ్ రైతుసంఘము రాష్టసమితి ఆధ్వర్యంలోజరిగిన ప్రాంతీయప్రాజెక్టుల మహాసభలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘము రాష్టకార్యవర్గసభ్యులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,అనంతపురముజిల్లాలోని హంద్రీనీవాప్రాజెక్టులతో పాటు, చాగల్లు,ే ఎండేకల్లు,భైరవానితిప్పప్రాజెక్టు,జీడిపల్లి రిజర్వాయర్లు భద్రత, కాలువలఆధునీకరణ,కుందుర్పి బ్రాంచి కెనాల్ ,యాడికీ కాలువ నీటిఅంశాలపైన భూ నిర్వాసితుల సమస్యల పైన పునరావాస ప్యాకేజీల పైన అనంతపురం జిల్లా కరువు పరిస్థితుల పైన మాట్లాడుతున్న దృశ్యం.

# గర్భాలయంలో గ్రానైట్తో అభివృద్ధి





రేపల్లె , (జనం రిపోర్టర్ ):రేపల్లె మండలం రేపల్లె పట్టణము ఇసుకపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబా సమేత చెన్న మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు దాత అయినటువంటి తాత ఏడుకొండలు సౌజన్యంతో స్వామివారి ఆలయంలో అంతరాలయము నందు గర్భాలయము నందు గ్రానైటు మార్పులు నూతనముగా సొంత నిధులతో నూతనముగా వేయించి ఉన్నారు ఈరోజు కళాన్యాసము జరిగినది పూర్తయినది తదనంతరము భక్తులకు స్వామివారి అమ్మవారి వీరభద్ర స్వామి యొక్క దర్శనము జరిగినది తదనంతరము భక్తులకు తీర్థప్రసాదములు ఆశీర్వచనము జరిగినది . ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారుకార్యనిర్వాహణాధికారి డివి వెంకట అప్పల ఆచార్యులు మరియు సదరు దేవస్థానము అనువంశిక అర్చక స్వామి స్వామి కొమ్మూరు పవన్ కుమార్ పూజా కార్యక్రమములు నిర్వహించారు యాగ్నిక స్వామి కొమ్మూరు ఫణి శర్మ పూజా కార్యక్రమములు హెూమములు చేయించినారు.

# బాధితున్ని పరామర్శించిన వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఈ ఊరి గణేష్



రేపల్లె (జనం రిపోర్టర్ ):నిజాంపట్నం మండలం ముత్తుపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ మెరుగుపాల అబ్ సలీమ్ గారు అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకొని వారిని పరామర్శించిన రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డా"ఈవూరు గణేష్ . ఈ కార్యక్రమంలో భాగంగా నగరం మండల కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ , రేపల్లె నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బెజవాడ జోసెఫ్ గారు, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు గాలిమోటు రాజశేఖర్ గారు నియోజకవర్గం యూవజన విభాగం అధ్యక్షులు దొంతిబోయిన కొండల రెడ్డి నడింపల్లి సర్పంచ్ సుబ్బారావు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరునాళ్లకు వచ్చే భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు









రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె మండలము అరవపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ బాలకోటేశ్వర స్వామి వారి దేవస్థానము 2025 శివరాత్రి మహోత్సవములు తిరుణాళ్ళు సందర్భంగా స్వామివారి దర్శనకు విచ్చేయు భక్తులకు సకల సౌకర్యములు చలువ పందిళ్లు విద్యుత్ అలంకరణ క్యూలైన్లు బ్యారికెడ్స్ శానిటేషన్ పనులు దేవస్థానం వైట్ వాషింగ్ ఆయిల్ పెయింట్స్ అన్ని పనులు తదితర ఏర్పాట్లు పూర్తి అయినవి 25.02.2025 రాత్రి ధ్వజ ఆరోహణముతో శివరాత్రి తిరుణాళ్ళు ఉత్సవములు ప్రారంభమగును ఈ సందర్భమున రా 25.02.25 రాత్రి 12 గంటల నుండి స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు స్వామి వారి దర్శనములు ప్రారంభమగును . 26 2 2025 రాత్రి 12 గంటలకు లింగోద్భవకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము ప్రారంభమగును ఈ సందర్భమున లింగోద్భవ కాలమున రుద్రాభిషేకములో పాల్గొనదల్చిన భక్తులు ముందుగా తమ గోత్రనామములు సదరు దేవస్థానము ప్రాంగణంలో కార్యనిర్వాహణాధికారి వారి కార్యాలయంలో వారి పేర్లను నమోదు చేయించుకుని వలసినదిగా కోరుచున్నాము లింగోద్భవ కాలమున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము అయిన తర్వాత స్వామివారి రక్షాబంధనములు పండిత ఆశీర్వచనము తీర్థ ప్రసాదములు పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు వితరణ జరుగును కావున భక్త మహాశయులందరూ ఈ స్వామివారి యొక్క పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అనుగ్రహమునకు పాత్రులు కావాల్సిందిగా కోరుకుంటున్నాను

# గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డి సి ఓ



రేపల్లె (జనం రిపోర్టర్ ): రేపల్లె 2వార్డు బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికతనికి చేసిన మంత్రి ఆదేశాలతోకదిలిన జిల్లా యంత్రాంగం.ఈ అరా కొరగా ఉన్న వసతుల ను పరిశీలించి, వాటి పరిష్కారానికిచర్యలు చేపడుతున్న అధికారులు.గురుకుల పాఠశాల సిబ్బందితో సమావేశమైన రు.తక్షణమే ప్రిన్సిపాల్ పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామంటున్న అమే తెలియజేశారునివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నమాన్నారుప్రిన్సిపాల్తోపాటు,పలువురిసిబ్బందిపై కూడా శాఖ పరమైన చర్యలు ఉంటాయనీ తెలియజేశారు.గతంలో ప్రిన్సిపాల్ కి ఎన్నోమార్లు చెప్పి, మెమోలు జారీ చేసిన మార్చుకొని వైఖరి డిసిఓ.గురుకుల పాఠశాల అభివృద్ధికి మంత్రి కేటాయించిన పది లక్షల నిధులు.వాటితో సమస్యల పరిష్కారానికి చర్యలు. తీసుకుంటామని డిసిఓ తెలిపారు

## ఆలపాటి గెలుపుకు టిడిపి నాయకులు కార్యకర్తలు విశేష కృషి



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఈరోజుఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మద్దతు గా మన ప్రియతమ నేత మంత్రివర్యులు "అనగాని సత్య ప్రసాద్ మరియు అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నం మండలం అడవులదీవిగ్రామపంచాయతి లోఎం ఎల్ సి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీసర్పంచ్ సొంటి రేణుక శ్రీనివాసరావు మరియు కూచిపూడి మోహన్ రావు ఉప సర్పంచ్ సయ్యద్ ఆలీ ఎంపీటీసీ మేకరాజేష్ కన్నా మరియు బూత్ కన్వీనర్లుకైతేపల్లిశ్రీనివాస్ సొంటి బ్రహ్మయ్య సురగాని నాగార్జున మోర్ల బస్సు పున్నయ్య మరియు సీనియర్ నాయకులు ఏమినని నాగలక్ష్మి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది

## స్వయంభూ శ్రీ భువనసుందరి సమేత దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ మహాశివరాత్రి ఆహ్వానం




దమ్మపేట,(జనం రిపోర్టర్ ):దమ్మపేట మండలం, ముష్టిబండ- వడ్లగూడెం గ్రామాల మధ్య నెలకొన్న దుర్గా మల్లేశ్వర స్వామి గట్టు నందు మహాశివరాత్రి సందర్భంగా త్రయాహ్నిక దీక్ష నిర్వహిస్తున్నామని, 24వ తేదీ సోమవారం ఏకాదశి రోజున విగ్నేశ్వర పూజ, స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి పంచామృత అభిషేకం, రుద్రహెూమం, గణపతి హెూమం, రాత్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి భజన బృందం చే భజనా కార్యక్రమం జరుపబడునని, 25 వ తేదీ మంగళవారం ద్వాదశి రోజున అమ్మవారికి లక్ష కుంకుమార్చన, చండీ హెూమం, నీరాజన మంత్ర పుష్పములతో పూజ, రాత్రి సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించబడుతుంది అని, 26వ తేదీ బుధవారం త్రయోదశి మహాశివరాత్రి పండుగ సందర్భంగా దేవాలయంలో ఉన్న కోనేరు వద్ద మహా కుంభమేళ పవిత్ర జలంతో స్నానాల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం తెల్లవారుజామున రెండు గంటల నుండి 11 గంటల వరకు రుద్రాభిషేక కార్యక్రమాలు జరుపబడును అని, లోక కళ్యాణార్థం గో-కల్యాణం జరుపబడును అని, తదుపరి నవగ్రహ హెూమాలు పూర్ణాహుతి, సాయంత్రం 6 గంటల నుండి కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు, శివపార్వతుల శాంతి కళ్యాణ మహెూత్సవం, రాత్రి 11 గంటల నుండి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి మూలవిరాట్ కి అన్నాభిషేకం. ఈ కార్యక్రమాలన్నీ ద్రాక్షారామం వేద పండితులు బ్రహ్మశ్రీ మైలవరపు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో జరుపబడును అని, గురువారం 27వ తేదీ ఉదయం 11 గంటల నుండి స్వామివారి మహా అన్నప్రసాద వితరణ జరుపబడును అని, ఈ సంవత్సరం పిల్లలకు, పెద్దలకు ఆహ్లాదం కొరకు కొలంబస్, నెట్ జంపింగ్ వంటివి కూడా ఏర్పాటు చేశాము అని ధర్మకర్తలు సాగిరాజు రాంబాబు రాజు, వేముల బాబు, పాలేటి చంద్రశేఖర్, రావు రాంబాబు, ఆలయ చైర్మన్ రావు గంగాధరరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్త బృందం తెలియజేశారు.

# గూడపాటి వెంకటేశ్వర్లు కు నివాళులు

రేపల్లె (జనం రిపోర్టర్ ):గూడపటి వెంకటేశ్వర్లు మృతి తీరనిలోటని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. వెంకటేశ్వర్లు పెద్దకర్మ పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు గుడపాటి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు కుమారుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు కు సంతాపాన్ని,తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీ శాసనసభ్యులు ముమ్మనేని వెంకట సుబ్బయ్య, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, మంత్రి సోదరులు శివప్రసాద్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కొలసాని రాము, ధర్మ తేజ తదితరులు ఉన్నారు.

## బ్రెయిన్ ఫిట్ఇన్ ఎగ్జాంపుల్ల్ రీఉమెన్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు




నార్పల(జనం రిపోర్టర్ ):విజనరీ ఎడ్యుకేటర్ శ్రీమతి రమాదేవి మొరుసు ,కి ప్రతిష్టాత్మకమైన బ్రెయిన్ఫీడ్ ఎగ్జాంప్లరీ ఉమెన్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు - 2025తో సత్కరించారుహైదరాబాద్, ఫిబ్రవరి 23, 2025: విద్యారంగంపై ఆమె చేసిన పరివర్తన ప్రభావాన్ని కీర్తిస్తూ, ఆంధ్రప్రదేశ్లోని నార్పలలోని సరస్వతీ విద్యా మందిరం డైరెక్టర్ శ్రీమతి రమాదేవి




మొరుసుకు గౌరవనీయమైన బ్రెయిన్ఫీడ్ ఎగ్జాంప్లరీ ఉమెన్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు - 2025 లభించింది.ఈ ప్రతిష్టాత్మక పురస్కారం శ్రీమతి మొరుసు యొక్క అచంచలమైన నిబద్ధత, నేర్చుకునే వినూత్న విధానానికి మరియు యువ మనస్సులను శక్తివంతం చేయడానికి ఆమె చేసిన అవిశ్రాంత ప్రయత్నాలకు నిదర్శనం. ఆమె దూరదృష్టి గల నాయకత్వం విద్యారంగంలో కొత్త బెంచ్మార్క్ని నెలకొల్పింది, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు విద్యావేత్తల తరానికి స్ఫూర్తినిస్తుంది.ఫిబ్రవరి 23, 2025న హైదరాబాద్లో జరిగిన బ్రెయిన్ఫీడ్ ఉమెన్ ఇన్ ఎడ్యుకేషన్ కాన్క్లేవ్ 2025లో గౌరవనీయులైన విద్యావేత్తలు, విధాన రూపకర్తలు మరియు ఆలోచనాపరుల సమక్షంలో ఈ అవార్డును ప్రదానం చేశారు.

# రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):వ్యవసాయ రంగాన్ని పూర్తి ఆధునీకరణ చేసే దశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయబాబు తెలిపారు. రైతు విశిష్ట సంఖ్య నమోదు కొరకు ఆదివారం మండలంలోని ఉప్పూడి అరవపల్లి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య



(యూనిక్ ఐడి) ఆధార్-కార్డు మాదిరిగా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. సొంత భూమి కలిగిన ప్రతి రైతు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. యూనిక్ ఐడి నంబర్ నమోదు చేసుకోవడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు రాయితీలు పొందవచ్చు అన్నారు. కిసాన్ కార్డులు అన్నదాత సుఖీభవ ద్వారా వచ్చే పథకాలు పెట్టుబడులు ఎరువుల రాయితీలు పంటల బీమా, గిట్టుబాటు ధరలు తదితర సౌకర్యాలని విశిష్ట సంఖ్య నమోదు చేసుకున్న రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి విశిష్ట సంఖ్య నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం తథ్యం




పెదకాకాని(జనం రిపోర్టర్ ):గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారి ఘన విజయం తథ్యం టిడిపి దళిత గిరిజన రాష్ట్ర నేతలు కొర్రపాటి సురేష్, తిరువీధుల శంకర్ ప్రసాద్లి :ఆదివారం పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ కొర్రపాటి సురేష్, యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు తిరువీధుల శంకర్ ప్రసాద్, పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 27 న జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మా నాయకులు టిడిపి జనసేన బిజెపి కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధిని కాంక్షించే మహెూన్నత వ్యక్తి మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారిని గెలిపించాలని పొన్నూరు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారి ఆదేశానుసారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు ఘన విజయం సాధించడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల టిడిపి నేతలు కోలాటపు మాణిక్యరావు, తెలుగు యువత నాయకులు దాసరి నరసింహ,గంజి రవితేజ,పంబా నూతన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు సిబ్బంది సమన్వయ లోపంతో సమస్యలు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా తక్షణ చర్యలు



రేపల్లె ,(జనం రిపోర్టర్ ):డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కోఆర్డినేటర్ పద్మజ తెలిపారు. శనివారం మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఆకస్మిక తనిఖీలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు బహిర్గతమయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లా కోఆర్డినేటర్ పద్మజ ఆదివారం గురుకుల



పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల హాస్టల్ పరిసరాలు, టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. స్నానాలకు, టాయిలెట్లకు వెళ్లేందుకు నీటి సప్లై లేకపోవడంతో సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. టాయిలెట్లను రన్నింగ్ వాటర్ పునరుద్ధరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ లో శానిటేషన్ మెరుగు పడేంతవరకు పాఠశాలలో ఉండి ప్రత్యేక పారిశుధ్య నిర్మూలన పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపల్ పర్యవేక్షణ లోపం, సిబ్బంది మధ్య సమన్వయ లోపం, టీం వర్క్ లేకపోవడంతో పాఠశాల అద్వాన్నంగా మారిందని మండిపడ్డారు. పారిశుద్ధ్యన్ని మెరుగుపరుచుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెట్టారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటేషన్ సూపర్వైజర్ తన సిబ్బంది చేత విధులు సక్రమంగా చేయించక పోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. మంత్రి బాల వీరాంజనేయ స్వామి సూచనల మేరకు విధులలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ తో పాటు16 మంది హౌస్ మదర్ లు, హెల్త్ సూపర్వైజర్ కు చార్జింగ్ మెమో ఇచ్చినట్లు తెలిపారు. పాఠశాలలో పరిశుభ్ర వాతావరణం నెలకొని మెరుగైన సౌకర్యాలు కల్పించే అంతవరకు సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మెమోలు తీసుకున్న సిబ్బంది వివరణలు తీసుకొని పాఠశాలలో ఉన్న సమస్యలపై నివేదిక రూపొందించి సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీకి తెలియజేస్తామన్నారు. సెక్రటరీ ఉత్తర్వుల మేరకు బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ మరియు సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

# ఎర్ర మట్టి అక్రమ రవాణా పైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిది (జనం రిపోర్టర్ ):జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మోమిన్ పేట్ మరియు నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్స్ పరిధిలలో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లు, మూడు టిప్పర్ లారీలు మరియు ఎర్రమట్టిని త్రావ్వుతున్న రెండు జేసీబీ లను సిజ్ చేసి ఆయా పోలీస్ స్టేషన్స్ లలో కేసులు నమోదు చెయ్యడం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపాటు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయని టాస్క్ ఫోర్స్ ఎస్సై వెల్లడించారు. మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవరం పల్లి గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి






ఎర్ర మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లు , ఒక జేసీబీ ని సిజ్ చేసి మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్కతల గ్రామ శివారులో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి మూడు

ఎర్రమట్టి తరలిస్తున్న టిప్పర్ లారీలను, ఒక జేసీబీ ని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు.

# శాస్త్రోక్తముగా ప్రారంభమ్మెన మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు





పెదకాకాని(జనం రిపోర్టర్ ):పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో ఆదివారము మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల మొదటి రోజు శ్రీ భ్రమరాంబ అమ్మవారు పెండ్లి కుమార్తె అలంకారములో భక్తులు దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవములలో భాగముగా ఆదివారము ఉదయం గం.5.00 లకు సుప్రభాత సేవ, పంచహారతులు గం.8.00 లకు స్వామి వారికి మహన్యాసపూరీర్వక ఏకాథ రుద్రాభిషేకం, సాయంత్రం గం.4.00 లకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, పంచగవ్యప్రాశన, దీక్షధారణ, త్రిశూలపూజ, అంకురారోపణ, వాస్తుపూజ, శ్కైవాగ్ని ప్రతిష్ఠాపన జరుగునని రాత్రి గం.10.30 లకు ధ్వజారోహణ, ఆలయ బలిహరణ, సంతానముద్దలు పెట్టు కార్యక్రమములు శ్కైవాగమ పద్ధతిన దేవస్థాన స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు పర్యవేక్షణలో వేదపండితులు, అర్చకస్వాములచే నిర్వహించినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ఆదివారము జరిగిన అంకురారోపణ తదితర పూజలలో పాల్గొన్నారు. ఈ రోజు ఉభయదాతలుగా పెదకాకాని గ్రామానికి చెందిన బోయపాటి రమణ ధనలక్ష్మీ దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మాఘ ఆదివారము సందర్భముగా ఆలయము భక్తులతో కిటకిటలాడినది. భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పొంగళ్ళు వండుకొని శ్రీ స్వామి వారికి నివేదిన చేసుకున్నారు. మేళతాళముల నడుమ ప్రభలతో ఆలయమునకు విచ్చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనము తర్వితగతిన అగు విధముగా దేవస్థాన అధికారులు తగు ఏర్పాట్లు చేసినారు. సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా ఆదివారము సాయంకాలము గం.6.00 భవానీ భక్త సమాజము, పెదకాకాని వారిచే భజన కాలక్షేపము, రాత్రి గం.7.00లకు శ్రీమతి యమ్. ప్రణతి, విజయవాడ వారిచే కూచిపూడి నృత్యము, రాత్రి గం.9.00 శ్రీ శివశక్తి నాట్యమండలి, పెద్దపల్లి వారిచే శ్రీ వల్లీ కళ్యాణం పూర్తి నాటకం తదితర సాంస్కృతిక కార్యక్రమములు భక్తులను రంజింప చేసినవి.శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ప్రతి భక్తునికి ఉచిత ప్రసాదము అందజేతలి ఆలయము ఉదయం గం.6.00 నుండి మధ్యాహ్నం ఆలయము మూయు వరకు తిరిగి సాయంత్రం గం.4.00 నుండి రాత్రి ఆలయము మూయు వరకు ఆలయ ప్రాంగణములో ఉచిత ప్రసాదమును భక్తులందరికి అందజేయవలెనని ఉద్దేశ్యముతో ఆలయ ప్రాకర మండపములో ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన క్యూల్కెను ద్వారా ఆదివారము నుండి ఉచిత ప్రసాదము వితరణను ప్రారంభించినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. మహాశివరాత్రి పర్వదినమున వికలాంగులకు, వృద్ధులకు మరియు చంటి పిల్లల తల్లులకుఉచితముగా వాహనము ద్వారా శ్రీ స్వామి, అమ్మవార్ల దర్శన ఏర్పాటు.మహాశివరాత్రి పర్వదినమున శ్రీ స్వామి వారి దర్శనార్ధము విచ్చేయు వృద్ధులు, వికలాంగులు, చంటిపిల్లల తల్లులకు దేవస్థానము వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్తలము (యాగంటి అపార్ట్‌మెంట్) వద్ద నుండి ఆలయము వరకు ఉచితముగా వాహన సర్వీసును దేవస్థానము వారు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు. కావున భక్తులు సదరు విషయము గమనించి దేవస్థాన వాహనములను వినియోగించుకొనవలసినదిగా తెలిపారు. బ్రహ్మోత్సవముల 2వ రోజు సోమవారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గాదేవి అలంకారముగా దర్శనమిస్తారని తెలిపారు. గురువారము సాయంకాలము గం.6.03లకు నరనంది వాహనముపై గ్రామోత్సవము అత్యంత వైభోపేతముగా జరుగునని కావున భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకొనవలసినదిగా ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.సం/-గోగినేని లీలాకుమార్ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి.

## ప్రయాణికులకు సౌకర్యవంతంగా లేని హసన్ పర్తి రోడ్ రైల్వే స్టేషన్



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్ ): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలోని హసన్ పర్తి రోడ్ రైల్వే స్టేషన్ కు వెళ్లేదారి పూర్తిగా అధ్వానంగా తయారయింది ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు దీనికి తోడు రైల్వే స్టేషన్ లో మరమ్మత్తులు కరువయ్యాయి వృద్ధులకు, చిన్నపిల్లలకు స్టేషన్కు వచ్చిన రైలు ఎక్కాలంటే సరైన ప్లాట్ ఫామ్ లేదు ప్రయాణం చేయలేకపోతున్నారువివరాల్లోకి వెళితే ప్రతిరోజు ఉదయంకాజీపేట్ నుండి బల్లర్షా వరకు రామగిరి,సింగరేణి ప్యాసింజర్,సాయంత్రం భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఎల్లాపూర్ గ్రామంలోని హసన్ పర్తి రోడ్ రైల్వే స్టేషన్ నుండి వెలుతుంటాయి.ఎల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఉండడం వలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రైల్లో ప్రయాణం చేయడానికి ఎల్లాపూర్ గ్రామంలోనీ హసన్ పర్తి రోడ్ రైల్వే స్టేషన్ కు వస్తుంటారు.స్టేషన్ మరమ్మత్తుల కోసం పాత స్టేషన్ శిథిలం చేసి కొత్త రైల్వేస్టేషన్ నిర్మించగా ప్ర యాణికులకు టికెట్ బుకింగ్ ,ఫ్లాట్ ఫామ్ లు సౌకర్యంవంతంగా లేకపోవడం వలన చుట్టుప్రక్కల గ్రామాల ప్రయాణికులు బల్లార్షా వైపు గాని, భద్రాచలం రోడ్డు, సికింద్రాబాద్ వైపుకు ప్రయాణం చేయడానికి ఎ ల్లాపూర్ గ్రామంలో ని హసన్ పర్తి రోడ్ రైల్వే స్టేషన్ ప్రయాణానికి సౌకర్యవంతంగా లేకపోవడం వలన ప్రక్క గ్రామమైన ఉప్పల్ రైల్వే స్టేషన్ కులేదా కాజిపేట్ రైల్వే స్టేషన్ కు వెళ్లాల్సి వస్తుందని ప్రయాణికులుఇబ్బంది పడుతున్నామని చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వచ్చే ప్రయాణికులుఅంటున్నారు.ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు,ప్రయాణం చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. స్టేషనులోనికివెల్లిటికెట్ బుకింగ్ నుండి టికెట్ తీసుకొనిబుకింగ్ ప్రక్కనున్నవిశ్రాంతి గది ప్రక్కనుండి 20మీటర్ల దూరంలో ఉన్న ఫ్లైఓవర్ మెట్ల నుండి ఫ్లై ఓవర్ ఎక్కధామంటే బుక్కింగ్ కౌంటర్ ప్రక్కనున్న విశ్రాంతి గది ప్రక్క నుండి కంకర తనుసులు ఫ్లైఓవర్ మెట్లకు అడ్డుగా పోసినారు. టికెట్ కౌంటర్ నుండి స్టేషన్ బయటికి వచ్చి ఫ్లైఓవర్ ఎక్కడానికి 50 మీటర్ల దూరంలో ఉంది.కంకర యాడ్ ఉండటంవలన ఒక్కొక్కసారికంకర లోడింగ్ కోసం స్టేషన్ లోని వెళ్లకుండా లోడింగ్ గుడ్స్ రైలున్ అడ్డుగా పెడుతున్నారు.మెట్ల గుండా ఓవర్ బ్రిడ్జి ఎక్కి టికెట్ తీసుకుందామంటే టికెట్ కౌంటర్ కు వెళ్లకుండా బ్రిడ్జి మెట్ల ముందు కంకర స్టోర్ చేయడం వల్ల ప్రయాణికులు బాగా ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా రైల్వే అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలనిరైల్వే అధికారులను ప్రయాణికులు వేడుకుంటున్నారు.

## సహస్రకవితాస్ఫూర్తి అవార్డును అందుకున్న ఉపాధ్యాయిని కవిత




ఇబ్రహీంపట్నం,(జనం రిపోర్టర్ ):ఉదయ సాహితీ సంస్థ హుస్నాబాద్ వారు నిర్వహిస్తున్న నేటికవిత వాట్సాప్ సాహితీ సమూహంలో కోరుట్ల వాస్తవ్యురాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నంలో తెలుగు ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న కవిత వివిధ అంశాలకు రోజుకొక కవిత చొప్పున తమ కవితా ప్రవాహాన్ని కొనసాగించి 1000 కవితలు పూర్తి చేసి ప్రతిభను చాటినందుకుగాను ఉదయ సాహితీ తెలంగాణ సాహిత్య వికాస వేదిక వారి ఆధ్వర్యంలో బోడెపూడి విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో సంస్థ నిర్వాహకులు ప్రముఖ రచయిత, విమర్శకులు దాస్యం సేనాధిపతి, దాస్యం లక్ష్మయ్య, ప్రముఖ కవయిత్రి వురిమల్ల సునంద సహస్రకవితాస్ఫూర్తి అవార్డును ప్రదానం చేశారు. ఇప్పటికే ఈ సంస్థ ఆధ్వర్యంలో కవితాభూషణ్, కవితావిభూషణ్ అవార్డులను కూడా అందుకున్న కవితకు ఈ సందర్భంగా పలువురు సాహితీ అభిమానులు అభినందనలు తెలిపారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కే ఆర్ దిలీప్




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్ ): ఈరోజు హసన్ పర్తి మండల కేంద్రంలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించిన హనుమకొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగింది యువత పెద్ద ఎత్తున క్రికెట్ పోటీల్లో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసినారు క్రికెట్ పోటీలు గెలుపు ఓటమి సమానంగా



తీసుకోవాలని అదేవిధంగా మహిళలకు కూడా పోటీలు నిర్వహించవలసిందిగా నిర్వాహకులను కోరినారు ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పాపిషెట్టి శ్రీధర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి,మాజీ ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ ఆరేళ్లి వెంకటస్వామి,జన్ను రవీందర్, సాయిని రామ రాజ్,కర్ర హరీష్ రెడ్డి,గడ్డం వరుణ్ కుమార్, క్రికెట్ నిర్వాహకులు శశి, సంపత్,సతీష్,రవీందర్, సాయి,యుగంధర్,దయాకర్ నరసింహారెడ్డి, శ్రీకాంత్ తదితరు పాల్గొన్నారు

# విద్యార్థులే నిజమైన దేశ సంపద





బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ):విద్యార్థులే నిజమైన దేశ సంపదని కరుణ- జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇనకొల్లు పోలీసు రావు అన్నారు.ఆదివారం ప్రతి నెల పదిమందికి చేయూతనిద్దాం- చైతన్య పరుద్దాం లో భాగంగా స్థానిక కర్లపాలెం బీసీ హాస్టల్ యందు వచ్చేనెల 10వ తరగతి ఎగ్జామ్స్ కి సిద్ధపడుతున్న విద్యార్థులకు అట్టలు, పరీక్ష సామాగ్రి అందించారు.ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ,విద్య మన జీవితాలను మారుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి సురేంద్రబాబు, పి నారాయణ తదితరులు పాల్గొన్నారువిద్యార్థులకు పరీక్షా సామగ్రిందిస్తున్న ఇనకొల్లు పోలీసు రావు.

## ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిర్విరామంగా కృషి చేయాలి.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 23.గురుకులాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి, గురుకులం లో మంజూరు చేసిన మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో రాత్రి బస నిర్వహించి, పిల్లలతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిర్విరామంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలురు)లో నైట్ హాల్ట్ నిర్వహించారు. గురుకులంలో చదువుతున్న పిల్లలతో కలెక్టర్ (ముఖా ముఖి) ఇంటరాక్ట్ అయ్యారు. గురుకులంలో అందిస్తున్న భోజనం నాణ్యత, విద్య, ఇతర వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే



నాణ్యమైన విద్యా విధానం గురించి, విద్యార్థుల విజయం కోసం తయారు చేసినటువంటి పరీక్ష ప్రణాళిక విధానాన్ని తెలుసుకొని, విద్యార్థులకు పరీక్షలకు అనుకూలంగా తయారు చేసినటువంటి ప్రణాళికను పరిశీలించి, పరీక్షల సమయంలో ధైర్యంగా ఉండాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని, ఒకే రోజు అద్భుత ఫలితాలు సాధించడం కుదరదని, నిరంతర శ్రమ తోనే ఉన్నత శిఖరాలు చేరుకుంటామని కలెక్టర్ తెలిపారు. గురుకులంలో మరమ్మత్తు పనుల మంజూరైన నిధులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# శ్రీ అభయఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



(జనం రిపోర్టర్ ):విజయనగరం జిల్లా : కొత్తవలస శ్రీ అభయఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం స్థానిక సీతంపేట గ్రామం నందు శ్రీ అభయ వీరాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవములు, వైభవంగా సీతంపేట గ్రామ పెద్దలు, మరియు తొమ్మిదో వార్డు నంబర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ అభయ వీరఆంజనేయస్వామి గత 32 సంవత్సరాల నుండి ఈ తీర్థ మహోత్సవంలో నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు, ఈ సందర్భంగా తెల్లవారుజామునండి, అభయాంజనేయ స్వామివారికి, తమలపాకులతో, ధూప దీప నైవద్యాలతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో సీతంపేట తుమ్మకాపల్లి రైతు సంఘం ప్రెసిడెంట్ ఎల్లపు శ్రీనివాసరావు, వై.వి. రమణ, డి వెంకట్, కే జగదీష్ రావు, పివి రమణ, బి.వి అప్పారావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు,

## గంగలో పుణ్య స్నానం చేసిన దాస్యం వినయ్ భాస్కర్ దంపతులు





హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్ ): మహా కుంభమేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ వద్ద ఉన్న గంగ, యమున, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ దంపతులు ఇద్దరు ఆదివారం రోజున సతీసమేతంగా వెళ్లి పుణ్య స్నానమాచరించారు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.

## పి 4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) సర్వేకు , నార్పల గ్రామ ప్రజల సహకరించాలి.




నార్పల(జనం రిపోర్టర్ ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 ( పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) సర్వేకు నార్పల గ్రామ ప్రజలందరూ సచివాలయ ఉద్యోగులకు సహకరించాలని తెలియజేస్తున్నాను ప్రజలందరూ సర్వేలో వాస్తవ సమాచారాన్ని సచివాలయ ఉద్యోగులకు ఇవ్వాలని కోరుతున్నాను నిరుపేదలైన ప్రజలకు, సంఘములో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక మరియు మౌలిక సదుపాయాలు కల్పించడం ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలు యధావిదంగా ఉంటాయని ఎటువంటి అపోహాలు పెట్టుకోకుండా సచివాలయ ఉద్యోగస్తులు తమ ఇండ్ల వద్ద వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు తమ యొక్క వాస్తవ సమాచారాన్ని అందివ్వాలని కోరడమైనది. నార్పల గ్రామ ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని మిమ్మల్ని కోరుతున్నానుఇట్లుమేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ,, శ్యామలగ్రేడ్ వన్ నార్పల

## సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించండి

### గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 23 జనం రిపోర్టర్: ప్రజా,కార్మిక,ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆదివారం అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ. చట్టసభల్లో సమస్యల పట్ల గొంతు వినిపించే నాయకులకు మొదటి ఓటు ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.చట్టసభలలో ఉపాధ్యాయుల, పాఠశాలల బలోపేతానికి కృషి చేసేది ఒక్క పిడిఎఫ్ ఎమ్మెల్సీ లు మాత్రమేనని తెలిపారు. పిడిఎఫ్ ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి డివి రాఘవులను గెలిపించాలని కోరారు. గురుకుల పాఠశాల, కళాశాలల్లో పని చేస్తున్న కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై అనేక పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని మద్దతు తెలిపారని గుర్తు చేశారు.దిడ్ల వీరరాఘవులను ఎమ్మెల్సీగా గెలిపించి చట్టసభలో పంపిస్తే సమస్యలపై శాసనమండలిలో లేవనెత్తి పరిష్కరించే విధంగా కృషి చేస్తారని పేర్కొన్నారు.ఆయన వెంట పలువురు గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నీలగిరి వార్త రిపోర్టర్ మహేందర్ ను పరామర్శించిన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన. భీమ్ భరత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్ ):గత రెండు నెలలుగా నీలగిరి వార్త రిపోర్టర్ మహేందర్ కు అనారోగ్య కారణంగా ఉండడంతో అది తెలుసుకొని. ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల



నియోజకవర్గ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ తన నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. వారికి కొంత ఆర్థిక సహాయం చేసి ఎలాంటి ఇబ్బందులు ఉన్న నాకు ఫోన్ చేసి మాట్లాడగలవని ధైర్యం చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ గణపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్న కృష్ణ చైతన్యకు వైఎస్ఆర్ సీపీ దివ్యంగుల విభాగం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



పొదిలి (జనం రిపోర్టర్ ):మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం సమన్వయకర్త అన్నా రాంబాబు గారి కుమారుడు అన్న కృష్ణ చైతన్య జన్మదిన సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర నాయకులు కొండరాజు రమణయ్య, ప్రకాశం జిల్లా విభాగం నాయకులు దేవళ్ల ఆంజనేయులు, బత్తిన నరసింహారావు, తవ్వ బ్రహ్మారెడ్డిల ఆధ్వర్యంలో పొదిలి పట్టణం నందు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నా రాంబాబు కుమారుడు కృష్ణ చైతన్య దివ్యాంగులకు ఎన్నో సహాయ సహకారాలు అందించే వారిని, ఎప్పుడు ఏ సమస్య పైన ఇంటికి వెళ్లినా వెంటనే పరిష్కరించే వారని అన్నారు. ప్రజాసేవకే జీవితం అంకితం చేశారని అన్నారు. అన్న కృష్ణ చైతన్య కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ అధినేత, విద్యావేత్త ఎంతోమంది పేద విద్యార్థులకు, దివ్యాంగులకు ఫీజు తగ్గించి విద్యను అందించిన మహా నేత అని అన్నారు

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ గడ్డం శంకరయ్య గారి జ్ఞాపకార్థం నిరుపేదలకు భోజనం పంపిణీ



ఫిబ్రవరి(జనం రిపోర్టర్ ):శ్రీకాళహస్తి వాస్తవ్యులు కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ గడ్డం శంకరయ్య గారి జ్ఞాపకార్థం వారి తమ్ముడు శ్రీ గడ్డం రవి గారు మరియు వారి కుటుంబసభ్యులు నిరుపేదలకు భోజనం అందించాలన్న మంచి ఉద్దేశంతో ఈరోజు హెూప్స్ ఫౌండేషన్ వారి ద్వారా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు హెూప్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని తిరుగుతున్న ఒక ఏరియాలోని నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కోటంక గ్రామంలో కొలువైయున్న గుంటి కింద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవాల సందర్భంగా



గార్లదిన్నె మండలం(జనం రిపోర్టర్ ):అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కోటంక సమీపంలో కొలువైవున్న శ్రీ గుంటి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 4వ వారం మాఘమాసం ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్వామి వారిని దర్శించుకున్న ,మాజీ మంత్రి వర్యులు,ఏమ్మెల్యే పరిటాల సునీత ,ప్రభుత్వ విప్, ఏమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు , ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి ,మాజీ జడ్పీటీసీ విశాలాక్షి ,మరియు గార్లదిన్నె మండల నాయకులు,కార్యకర్తలు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిభిరాన్ని ప్రారంభించడంతో పాటు భక్తులకోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులతో కలసి సహపంక్తి భోజనం చేయడం జరిగింది. అనంతరం ఎడ్ల పోటీల ప్రదర్శనను ప్రారంభించి వచ్చిన భక్తులను,రైతులను,నాయకులను, కార్యకర్తలను కలవడం జరిగింది...

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు అంబేద్కర్ మేధస్సుకు రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంలి






పెదకాకాని (దుగ్గిరాల)(జనం రిపోర్టర్ )ఎస్సీ , ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత పై రాష్ట్రాలకు స్వేచ్ఛ అధికారాలను బదలాయిస్తూ ఇచ్చిన సదరు తీర్పు చారిత్రకం సంచలనంలి....ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ వెల్లడిలి...చట్టాన్నే తలదన్ని అధిగమించే అధికారాలను న్యాయ వ్యవస్థ కు కట్టబెట్టిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రత్యేకతను విశిష్టతను తెలియజేస్తుందని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది చిలువూరు నాగరాజు అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం సుమారు రెండు దశాబ్దాలుగా విచారణ చేస్తుంటే సుప్రీం కోర్టు 5 జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం వర్గీకరణకు అనుకూలంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూవిస్తృత అభిప్రాయం కోసం 7 గురు జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం బదిలీ చేసిన తర్వాత తమ ఓటు బ్యాంక్ రాజకీయాలు మనుగడ కోసం 2022 లో అఫిడవిట్ దాఖలు చేసిన మోడీ ప్రభుత్వం దానికి వత్తాసుగా 23 వ వాడిగా పిటిషన్ వేసిన మంద కృష్ణ మాదిగ ఉన్నాడని ఆ ప్రకటన లో నాగరాజు తెలిపారు.పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిగ జనసేవా సమితి అంబేద్కర్ వైజ్ఞానిక తత్వం ప్రేరణగా సుప్రీం కోర్టు లో రాజీలేని పోరాటం చేసి నిలిచి గెలిచి యవర్భారత దేశానికే ఆదర్శంగా నిలిస్తే

సుప్రీం కోర్టుకు అంబేద్కర్ రాజ్యాంగం పార్లమెంటును కూడా తలదన్నే అధిగమించే హక్కులు అధికారాలపై కనీస అవగాహన లేని కృష్ణ మాదిగ కేవలం పార్లమెంటు చుట్టూ రాజ్యాంగ సవరణ అంటూ ప్రదక్షిణలు చేసి కుదుర్చుకున్న చీకటి ఒప్పందం మేరకు ప్రతి ఎలెక్షన్ కు ముందు లక్షల మాదిగలను పోగేసి నిస్సిగ్గుగా అంబేద్కర్ భావజాలానికి విరుద్ధంగా తాను మాదిగ మనువాదిగా రూపాంతరం చెందడమే కాకుండా యావత్తు అమాయక మాదిగ జాతిని మనువాదులకు బానిసలుగా తీర్చి దిద్దే భయంకర కుట్ర చెయ్యడం దారుణం క్షమించరాని నేరమే నాని నాగరాజు ఆరోపించారు. అందుకు మంద కృష్ణమాదిగ ఎప్పటికైనా తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవలసిందే అని అన్నారు.చారిత్రక జడ్జిమెంట్ సందర్భంగా రాజ్యాంగ ధర్మాసనం అంబేద్కర్ రాజ్యాంగ వైశిష్ట్యాన్ని కీర్తిస్తే ఇది కేవలం జడ్జిమెంట్ మాత్రమే కాదు ఈ సందర్భంలో సుప్రీం కోర్టు సబార్డినేట్ లా డెలిగేటెడ్ లా ను క్రియేట్ చేసింది. ఈ లా ను అన్ని రాష్ట్రాలు తప్పనిసరిగా అమలు చేయాలి,రాజ్యాంగ పీఠిక లోని మూడు మౌలిక అంశాలు న్యాయం సమానత్వం రాజ్యాంగ త్రికములు ఎంత విశిష్టమైనవో విస్తృతమైనవో ఈ తీర్పు తెలియజేస్తుంది. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి భారత ప్రజాస్వామ్య స్వామ్యానికి ప్రాణ వాయువైన ప్రజాస్వామ్య తత్వాన్ని ప్రతిబింబించే సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమైన మైనదని నాగరాజు ఆ ప్రకటన తెలిపారు. 7 దశాబ్దాల పైబడిన జఠిల సమస్య ఎస్సీ రిజర్వేషన్ల ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ కై చట్టాన్నినను తలదన్ని అధిగమించి న్యాయం వెలువరించిన ఈ తీర్పు తీర్పు మాత్రమే కాదు ,ఇది దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో తప్పనిసరిగా అమలు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదనీ జస్టిస్ లోకూర్ కమిషన్ (1964), జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ ( 1997) జస్టిస్ ఉష్ మెహ్రా కమిషన్ (2007) ల నివేదికలు వర్గీకరణను సంపూర్ణంగా సమర్ధించినప్పటికి సదరు కమిషన్లను నియమించిన ఆయా ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లోపించడం వలన భారత ప్రజాస్వామ్య దేవాలయం పార్లమెంటు వేదికగా పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించే రాజకీయ పార్టీల రాజకీయం కారణంగా పార్లమెంటులో రాజ్యాంగ సవరణకు నోచుకోని విచిత్ర వికృత వైనం వైఖరి గర్హనీయం భారత ప్రజాస్వామ్య మనుగడకు ఆందోళనకరం.భారత న్యాయ వ్యవస్థ కు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఈ అసాధారణ హక్కులు అధికారాలు దాని విస్తృతి వైశిష్ట్యాన్ని తెలియజేస్తున్నది.అసలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాల్సింది భారత ప్రజాస్వామ్యానికి దేవాలయమైన అత్యున్నత చట్ట సభ పార్లమెంటులో 341 ఆర్టికల్ కు రాజ్యాంగ సవరణ చేసి క్లాజ్ 3 ను చేర్చడం ద్వారానే, కానీ ప్రజాస్వామ్య దేవాలయం లాంటి పార్లమెంటు లో సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు నియమించబడిన కమీషన్ల రిపోర్టులన్ని వర్గీకరణను నిర్ద్వంద్వంగా సమర్ధిస్తున్నటికి చట్ట బద్ధత కల్పించకుండా 7 దశాబ్దాల పైబడి సుధీర్ఘ కాలయాపన చేసి సామాజిక న్యాయానికి దూరంగా ఎస్సీ ల్లోని ఉపకులాలను నెట్టివేసిన దుర్మార్గ వైఖరి పార్లమెంటు క్రియాశీలత చర్యాశీలత శక్తిశీలత గతిశీలత లను ప్రశ్నార్థకం చేయు చున్నవి. సుప్రీం కోర్టు 7 సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో అంబేద్కర్ రాజ్యాంగంలోని సమానత్వ సూత్రం ఆర్టికల్ 14 దానికి అనుబంధంగా ఆర్టికల్ 15 , ఆర్టికల్ 16 లు ప్రధాన పాత్ర పోషించినవి. ఎవరూ భ్రమల్లో విహరించవద్దని వర్గీకరణ చెయ్యకూడదని రాజ్యాంగంలో ఎక్కడా లేదని అసలు వర్గీకరణ చేయడానికి రాజ్యాంగ సవరణ అవసరం లేదని అంబేద్కర్ రాజ్యాంగ ఆర్టికల్ 14, 15,16,341, 365 366 లను ఇంటర్ ప్లే చెయ్యడం ద్వారానే జడ్జిమెంట్ ఇస్తున్నట్టు ప్రకటించడం ముదావహం అని చిలువూరు నాగరాజు అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలోని త్రికముల ద్వారా 8 దశాబ్దాల గణతంత్ర భారత దేశంలో రిజర్వేషన్ల అమలులో ఏ రెండు ఉప కులాల మధ్య సామాజిక ఆర్థిక సమానత్వం లేదని అలాంటప్పుడు ఎస్సీ వర్గం ఒక సమాజాత శ్రేణి ఎలా అవుతుందని అది ఒక అసమాజాత విషమ శ్రేణి అవుతుందని దీనికి కారణం ఒకటి రెండు ఉప కులాలు సింహ భాగం వారి జనాభాకు మించి అవకాశాలు పొందటమేనని దీనిని రూపుమాపి ఎస్సీ ల్లోని అతి పేద అట్టడుగు వర్గాలు రిజర్వేషన్ ఫలాలు అందాలని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం వ్యాఖ్యానించింది. మనది విశ్వ విఖ్యాత ప్రజాస్వామ్య భారతదేశం. అందు పార్లమెంటు ప్రజాస్వామ్య దేవాలయం శాసన ప్రధాన కార్యాలయం. ప్రతి రాష్ట్రంలో శాసన సభలు దీనికి అనుగుణంగా రాజ్యాంగ ప్రధాన సూత్రాలకు అనుగుణంగా శాసనాలను రూపొందించాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్య ముసుగులో పెత్తందారీ వ్యవస్థ నియంతృత్వ పోకడలు అరాచక పర్వం మన కళ్లముందు స్పష్టంగా గోచరిస్తుంది ఈ నేపథ్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయ న్యాయ బద్దంగా ప్రజలఆకాంక్షలను నెరవేర్చకుండా చట్ట శాసన సభల ప్రజాప్రతినిధులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించడం క్షమించరానిదే. ప్రభుత్వాలు అధ్యయనం కోసం కొన్ని కమిషన్లు నియమించడం జరిగినప్పటికీ వాటి నివేదికలను రిపోర్టులకు చట్టబద్ధత లేకపోవడం సమస్య పరిష్కారం కాకుండా ఇంకా తీవ్ర రూపం దాల్చడానికి దారి తీసింది. ప్రభుత్వాలు నియమిస్తున్న కమీషన్ల రిపోర్టులకు నివేదికలకు చట్ట బద్ధత లేకపోతే అసలు కమీషన్లు నియమించడం వలన ప్రయోజనం శూన్యం కదా జస్టిస్ లోకూర్ కమిషన్ , జస్టిస్ రామ చంద్రరాజు కమిషన్ జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్లు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సమర్ధిస్తూ నివేదికలు సమర్పించాయి కూడా జస్టిస్ లోకూర్ కమిషన్ ఎస్సీ రిజర్వేషన్లను సింహ భాగం అనుభవించడం ఇది ఒక రకమైన దోపిడీయే అని జనాభా నిష్పత్తికి విలోమానుపాతంగా రిజర్వేషన్ ఫలాలను అనుభవించిన సదరు ఉప కులాన్ని సామాజిక వర్గాన్ని అసలు ఎస్సీ వర్గం నుండే తొలగించాలని 1964లో నియమించ వద్ద జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక సమర్పించిన తదుపరి నియమించ బడిన కమిషన్లు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సమర్ధనీయం అన్నప్పటికి అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ప్రవర్తించక పోవడం సమస్యను పరిష్కరించకపోగా ఇంకా జఠిలం చేయడానికి పరోక్షంగా దారితీయడం దారుణం.దేశ వ్యాప్తంగా కోట్ల మంది సామాజిక న్యాయం కోసం దిక్కులు పిక్కటిల్లేలా స్వరపేటికలు పగిలేలా గొంతు చించుకుంటుంటే ప్రజా ప్రాతినిధ్యం వహిస్తున్న చట్ట సభల ప్రతినిధుల్లో ఎవరైనా చట్ట శాసన సభలు వేదికగా సమస్యను ప్రస్తావించారా కానప్పుడు సదరు సభలు ప్రజా ప్రాతినిధ్య సభలు బేలా అవుతాయి వారెలా ప్రజాప్రతినిధులు అవుతారు లేకపోతే అంటరానితనం వేల ఏళ్లు అమలు అయిన భారత దేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంటరాని కులాల చట్ట సభల్లో కూడా ప్రస్థావనార్హం కానీ సమస్యగా పరిణమించిందా అదే నిజం అయితే చట్ట సభలు కూడా నేటి ఆధునిక అంబేద్కర్ రాజ్యాంగం అమలు ఈ సందర్భంలో భారత అత్యున్నత న్యాయ వ్యవస్థ సుప్రీం కోర్టు సంక్లిష్టమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సమస్యతో పాటు ఎస్టి రిజర్వేషన్ల వర్గీకరణ సమస్యకు కూడా పరిష్కరించడం హర్షణీయం. చట్ట వ్యవస్థలను అధిగమించి న్యాయ వ్యవస్థకు అంబేడ్కర్ రాజ్యాంగం కల్పించ . చట్ట న్యాయ వ్యవస్థలో ఇది గొప్పది ఏది సుప్రీం ఏది దీనిపైన పైచేయి సాధిస్తుంది ఒక ఘర్షణాత్మక పరిస్థితులు ఉద్భావించినపుడు సంక్షోభం ఏర్పడినపుడు చట్ట వ్యవస్థలను అధిగమించే తలదన్నే ఆధిపత్యం న్యాయ వ్యవస్థకు ఇవ్వడం అంబేద్కర్. విశ్వ వైజ్ఞానిక తత్వానికి మేధస్సుకు ఉదాహరణ . చట్ట వ్యవస్థల ఇక చత్రాధిపత్యానికి చెక్ పెట్టడానికి ఇలాటి రాజ్యాంగ విశిష్టత దోహదం చేస్తుంది. చట్ట వ్యవస్థలు సిగ్గుతో తలవంచుకోవాలి ఈ సందర్భంలో ఇలాంటి న్యాయ వ్యవస్థల నియంతృత్వ విశిష్ట వైఖరి చట్ట సభల ఆధిపత్యాన్ని ఔన్నత్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నప్పటికీ సమస్యలను పరిష్కరించాల్సిన చట్ట శాసన వ్యవస్థకు నిర్లక్ష్యం వహిస్తూ సంక్షోభాన్ని సృష్టించే సందర్భంలో న్యాయ వ్యవస్థల విశ్వ మానవ హక్కుల వైజ్ఞానిక విశ్వ విఖ్యాత భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కు చిలువూరు నాగరాజు మాదిగ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# మంద కృష్ణ మాదిగ అంటేనే ట్రాక్ రికార్డ్



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్ ): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు జాతీయ నేత బడుగు బలహీన వర్గాల ఆశ కిరణం మందకృష్ణ మాదిగ అంటేనే ట్రాక్ రికార్డ్ ఇండియాలో 100 సక్సెస్ రేట్ ఉన్న ఒకే ఒక్క ప్రజా నాయకుడు మంద కృష్ణ మాదిగ ఆయన నేతృత్వంలో సాధించిన విజయాలు ఫలితాలు ఎస్సీ వర్గీకరణ సక్సెస్,ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ సక్సెస్,హృద్రోగ చిన్నారుల ఉచిత గుండె ఆపరేషన్ సక్సెస్ ఆరోగ్యశ్రీ సక్సెస్,వికలాంగుల పెన్షన్లు సక్సెస్,వృద్దులు వితంతువుల పెన్షన్లు సక్సెస్, ఉచిత రేషన్ బియ్యం పెంపు సక్సెస్,తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం సక్సెస్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్ట పరిరక్షణసక్సెస్,అత్యాచారాల నిరోధక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు సక్సెస్, ఈ పది అరుదైన అద్భుతమైన ఉద్యమ ఘట్టాలు ఫలితాలులబ్దిదారులు1) ఎస్సీ వర్గీకరణ సాధించడం వల్ల 25 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి,లక్ష మంది విద్యార్థులు ఉన్నత విద్యావకాశాలు లభించాయి. 2) ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ లు సాధించడం వల్ల వేలాది మంది దళిత గిరిజన ఉద్యోగస్తులు తమ శాఖల్లో పదోన్నతులు పొంది ఉన్నత స్థాయికి ఎదిగారు. 3) గుండె జబ్బుల చిన్నారుల పోరాటం ద్వారా ప్రభుత్వం ద్వారా 2 లక్షల మంది చిన్నారులకు ఉచిత ఆపరేషన్ లు జరిగాయి.రెండు లక్షల మంది చిన్నారుల ప్రాణాలు నిలబడ్డాయి. 4) ఆరోగ్యశ్రీ ద్వారా 9 కోట్ల మంది నిరుపేద తెలుగు ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా పొందడంతో పాటు ప్రాణాలు కాపాడుకొని ఆరోగ్య భద్రతను పొందుతున్నారు. 5) వికలాంగుల పెన్షన్ ల సాధించడం ద్వారా తెలంగాణలో 8 లక్షల ఆంధ్ర ప్రదేశ్ లో 12 లక్షల మంది వికలాంగులకు లబ్ధి చేకూరింది దాదాపూ 20 లక్షల మంది ఆత్మగౌరవంతో పెన్షన్ పొందుతూ గౌరవంగా జీవించే ఉన్నత స్థితి కలిగింది 6) వృద్దులు,వితంతువుల పెన్షన్ ల ద్వారా తెలంగాణలో 30 లక్షల మందికి ,ఆంధ్రప్రదేశ్ లో సుమారుగా 40 లక్షల మంది మొత్తం 70 లక్షల మంది వృద్దులు, వితంతువులు పెరిగిన పెన్షన్లు అందుకొని లబ్ది పొందారు. ఇతరుల మీద అధారపడకుండా గౌరవంతో జీవిస్తున్నారు. 7) తెల్ల రేషన్ కార్డు ద్వారా బియ్యం కోటా పెరగడం వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 3 కోట్ల 38 లక్షల నిరుపేద కుటుంబాలకు లబ్ది చేకూరింది.పేద వాడికి కడుపు నిండా మెతుకుకు ఉపయోగపడింది. 8) తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం జరిగిన పోరాటం వల్ల సుమారు 500 కుటుంబాలకు లబ్ధి చేకూరింది..దాని వల్ల కుటుంబానికి 10 లక్షల డబ్బుతో పాటు ఒకరికి ఉద్యోగం, మూడు ఎకరాల భూమి లభించింది.అమరుల త్యాగం వృథాగా పోలేదు,ఎవరి మీద ఆధారపడకుండా వారి కుటుంబాలు గౌరవంగా జీవించే స్థితి కలిగింది. 9) ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించడం వల్ల దేశ వ్యాప్తంగా కోట్లాది మంది దళిత గిరిజన ప్రజలు సాంఘిక భద్రతను పొందుతున్నారు.అగ్రక్రుల అహంకార శక్తుల నుండి రక్షణ కోసం పురుడుపోసుకున్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కొన్ని కుట్రల జరిగి ప్రమాదంలో పడితే జాతీయ స్థాయిలో ఉద్యమం చేసి పరిరక్షించడం జరిగింది. 10) తెలంగాణ రాష్ట్రంలో మహిళల మీద జరుగుతున్న హత్యలు అత్యాచారాలను నిరోధించడానికి పోరాటం చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన ఫలితంగా 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పడ్డాయి.దాని వల్ల హత్యలకు అత్యాచారాలు గురైన వందలాది మంది మహిళలకు న్యాయం జరిగింది. దోషులకు శిక్షలు పడ్డాయి. మహిళలకు సాంఘిక భద్రత కలిగింది.ఇరవై ఏళ్ల క్రితం రద్దు కాబడిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తిరిగి డిల్లి స్థాయిలో పోరాడి మళ్ళీ సాధించడం జరిగింది.దాని ఫలాలు వంద తరాలకు అందబోతున్నాయి.ఇలా చెప్పుకుంటే అనేక పోరాటాలు , అనేక ఫలితాలు ఉన్నాయి.అందులో ప్రధాన ఘట్టాలను మాత్రమే పైన పేర్కొనబడినవి.గత ముప్పై ఏళ్ల కాలంలో ఎంచుకున్న అంశం మీద నిర్ణయం తీసుకొని,దాని సాధనకు కార్యాచరణ చేపట్టి , ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేసి ప్రతి డిమాండ్ ను సాధించిన చరిత్ర మంద కృష్ణ మాదిగది.మంద కృష్ణ మాదిగ ఒక్కసారి టార్గెట్ పెట్టుకున్నాడంటే సాధించదాక వదిలిపెట్టలేదుఅందుకే ఇండియాలో వంద శాతం సక్సెస్ రేట్ ఉన్న ఒకే ఒక్క నాయకుడు మంద కృష్ణ మాదిగ,మంద కృష్ణ మాదిగ చేతిలో అధికారం లేదు,పదవీ లేదు,కానీ కేవలం ఉద్యమ శక్తితోనే కోట్లాది మంది ప్రజలకు లబ్ది చేకూర్చాడు.కులంతో,మతంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర మంద కృష్ణ మాదిగ నాయకత్వానిది.నేటి ఆధునిక భారతదేశంలో ఉద్యమ శక్తితో, పోరాట పటిమతో ఎన్నో విజయాలు సాధించి వాటి ఫలాలు కోట్లాది ప్రజలకు అందించిన ఒకే ఒక్క నాయకుడు మంద కృష్ణ మాదిగ మాత్రమేఇలాంటి చరిత్రకు పద్మశ్రీ ఒక ఉపశమనం మాత్రమేఈ చరితకు ఈ ఘనతకు దక్కాల్సింది,చెందాల్సింది ఎంతో ఉంది ప్రజలు ఆ నిర్మాణానికి పునాదులుగా నిలుస్తారని ఆశిస్తున్నాం.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు. తెలియజేశారు



## ఢిల్లీ అసెంబ్లీ ప్రతిపక్షనేతగా ఎన్నికైన అతిషీ..



న్యూఢిల్లీ : ఆప్‌నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిషీ అసెంబ్లీ ప్రతిపక్షనేతగా ఎన్నికయ్యారు. కీలక పదవిని చేపట్టిన తొలి మహిళా నేతగా అతిషీ చరిత్రలో నిలిచారు. అదేవిధంగా రానున్న అసెంబ్లీ సెషన్‌లో ఒక మహిళా ప్రతిపక్ష నేతగా అతిషీ, ఢిల్లీ మహిళా ముఖ్యమంత్రిని మొదటిసారి ఎదుర్కోనున్నారు. ఆదివారం నిర్వహించిన ఆప్ శాసనసభా పక్ష సమావేశంలో అతిషీని ప్రతిపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కీలక పదవి కోసం ఎమ్మెల్యే సంజీవ్ ఝా ఆమె పేరును ప్రతిపాదించారు. తనను విశ్వసించినందుకు ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్‌కు, శాసనసభా పక్షానికి అతిషీ ధన్యవాదాలు తెలిపారు. బలమైన ప్రతిపక్షం ప్రజల గొంతుకకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ సమావేశాల మొదటి సెషన్ సోమవారం నుండి ప్రారంభం కానుంది. మూడు రోజుల పాటు జరగనున్న సమావేశాల్లో గత ఆప్ ప్రభుత్వ పనితీరుపై కాగ్ నివేదికను సభలో ప్రవేశపెట్టనున్నట్లు బిజెపి పేర్కొంది.

## ముందుకు వెళ్లడం సాధ్యం కావడం లేదు




హైదరాబాద్ : " ముందుకు వెళ్లడం సాధ్యం కావడం లేదు.. ప్రయత్నం చేస్తున్నాం " అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఉదయం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం పై మంత్రి జూపల్లి కృష్ణారావు మరో కీలక ప్రకటన చేశారు. ఆయన ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో మాట్లాడారు. కార్మికులు చిక్కుకున్న 100 మీటర్ల ప్రాంతం వరకు మంత్రి వెళ్లగలిగారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ .. పైకప్పు కూలడంతో మట్టి, బుదర చేరుతోందన్నారు. రెస్క్యూ టీమ్ ఇంకా ముందుకు వెళ్లడం సాధ్యం కావడంలేదని, ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. పరిస్థితిని అధికారులతో కలిసి నిత్యం పరీక్షిస్తున్నామని అన్నారు. ఇదిలా ఉండగా %ౌ% నాలుగు గంటల తరువాత టన్నెల్ నుంచి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం తిరిగి వచ్చింది. 12 కిలో మీటర్లు అండర్ టన్నెల్ ట్రైన్‌లో ప్రయాణించి అక్కడి నుండి రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లారు. మోకాలు లోతు వరకు నీరు నిండి ఉండడంతో ముందుకు వెళ్లలేకపోయారు. మొత్తం ఆరు మీటర్ల మీద బురదతో నిండిపోయిందని అధికారులు చెబుతున్నారు. ఫ్లై కెమెరాతో లోపల దృశ్యాలను చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. సాంకేతిక మిషనరీతో లోపలికి వెళ్లాలని ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు చెబుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలతో మరోసారి లోపలికి వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

## సైన్స్ పట్ల యువతకు ఆసక్తి కలిగించాలి



న్యూఢిల్లీ : సైన్స్ పట్ల యువత, చిన్నారులకు ఆసక్తి కలిగించడం చాలా ముఖ్యమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఆదివారం మన్‌కీబాత్‌లో ఆయన నేషనల్ సైన్స్ డే గురించి మాట్లాడారు. సైన్స్ పట్ల అవగాహన పెంచేందుకు 'శాస్త్రవేత్తగా ఒకరోజు' వ్యవహరించాలని యువత, చిన్నారులకు సూచించారు. ఒకరోజు తప్పనిసరిగా మీకు దగ్గరలోని రీసెర్చ్ ల్యాబ్, ప్లానిటోరియం లేదా సైన్స్ సెంటర్ వంటి ప్రదేశాలను సందర్శించాలని సూచించారు. తన రాకెట్ ప్రయోగాల్లో సెంచరీ సాధించిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను ప్రశంసించారు. గత నెల ఇస్రో 100వ రాకెట్ ప్రయోగానికి దేశం సాక్షిగా నిలిచిందని అన్నారు. అడుగడుగునా సవాళ్లు ఎదురైనా మన శాస్త్రవేత్తలు వాటిపై విజయం సాధిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. గడిచిన పదేళ్లలో సుమారు 460 ఉపగ్రహాలను ప్రయోగించామని, వాటిలో ఇతర దేశాలకు చెందినవి కూడా ఉన్నాయని అన్నారు. అంతరిక్ష శాస్త్రవేత్తల బృందంలో మహిళల భాగస్వామ్యం నిరంతరం పెరుగుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## వామ్మో.. ఈ రైళ్లు ఇంతలేటా.. ఇక కుంభమేళాకు వెళ్లినట్లే!




న్యూఢిల్లీ : యూపీలో జరుగుతున్న మహాకుంభమేళా మరో మూడు రోజుల్లో అంటే ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియనుంది. దీంతో బీహార్ నుంచి ప్రయాగ్‌రాజ్ వెళ్లాలనుకుంటున్న భక్తులు పలు రైళ్లను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపధ్యంలో పట్నా జంక్షన్‌తోపాటు బీహార్‌లోని పలు రైల్వేస్టేషన్‌లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ప్రయాగ్‌రాజ్ వెళ్లే రైళ్లలోకి ఎలాగైనా ఎక్కాలని పలువురు ప్రయాణికులు ప్రయత్నిస్తున్నారు. దీంతో వారిని నిలువరించడం రైల్వే పోలీసులకు కష్టంగా మారింది. కాగా ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, రైల్వేశాఖ పలు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. అయితే ఈ రైళు ఊహకందనంత లేటుగా నడుస్తున్నాయి. బీహార్ లోని పట్నా మీదుగా 10 రైళ్లు నడుస్తున్నాయి. అయితే ఇవన్నీ చాలా ఆలస్యంగా రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్ నుంచి పట్నా వచ్చే ప్రత్యేక రైలు (23320) ఏకంగా 37 గంటలు లేటుగా గమ్యస్థానానికి చేరుకుంది. గురువారం మధ్యాహ్నం 12:30కు ప్రయాగ్‌రాజ్ నుంచి బయలుదేరిన ఈ రైలు శనివారం రాత్రి 10:18కి పట్నా జంక్షన్ చేరుకుంది. ఇదేవిధంగా సిక్కిం ఎక్స్‌ప్రెస్ కూడా శనివారం 20 గంటలు లేటుగా పట్నా చేరుకుంది. అనన్‌సోల్ మహాకుంభ్ రైలు 9 గంటలు ఆలస్యంగా నడిచింది. కామాఖ్య నుంచి బయలుదేరిన కుంభమేళా స్పెషల్ రైలు నాలుగు గంటలు లేటుగా గమ్యస్థానానికి చేరుకుంది.

# సుంకాల భారం అమెరికాపైనే!

**ఫార్మా ఎగుమతులపై అగ్రరాజ్యం ప్రతీకార సుంకాలు విధించకపోవచ్చంటున్న భారత కంపెనీలు**

**ఔషధ దిగుమతులపై ఆధారపడినందున పన్నుల వడ్డనపై వెనక్కితగ్గే అవకాశం ఉందని అంచనా**

**ఒకవేళ ప్రతీకార సుంకాలు విధిస్తే నష్టం ఆ దేశానికే ఉంటుందని స్పష్టికరణ**



ఔషధాలు, ఆటోమొబైల్, సెమికండక్టర్ దిగుమతులపై దాదాపు 25 శాతం లేదా అంతకంటే ఎక్కువ సుంకాలను విధించాలని యోచిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. భారత్ నుంచి ఔషధ ఎగుమతుల్లో యూఎస్ మార్కెట్ తొలి స్థానంలో ఉంది. అలాగే అమెరికా వినియోగిస్తున్న జనరిక్స్‌లో దాదాపు సగం వాటా భారత్ సమకూరుస్తోంది. దీంతో ట్రంప్ ని ర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. ఔషధ దిగుమతులపై ఆధారపడ్డ యూఎస్ ప్రతీకార పన్నుల విషయంలో ఒక అడుగు వెనక్కి వేసే అవకాశమే ఉందని భారతీయ ఫార్మా కంపెనీలు, నిపుణులు కుండబద్దలు కొడుతున్నారు. యూఎస్ వెలుపల అత్యధిక యూఎస్‌ఎఫ్‌డీఏ ఆమోదం పొందిన ఔషధ తయారీ ప్లాంట్లు ఉన్నది భారత్‌లోనే. పైగా ఇప్పటికిప్పుడు డిమాండ్‌కు తగ్గట్టుగా మందులను సరఫరా చేసే స్థాయిలో అక్కడి కంపెనీల సామర్థ్యం లేదు. ఇదంతా ఒక ఎత్తైతే ఒకవేళ ఔషధాలపై ప్రతీకార పన్నులు విధిస్తే తమపై ప్రభావం తక్కువేనని, దిగుమతుల భారం యూఎస్‌పైనే ఉంటుందని భారతీయ కంపెనీలు స్పష్టం చేస్తున్నాయి.

### ప్రధాన మార్కెట్‌గా యూఎస్..

భారత్ నుంచి ఎగుమతి అవుతున్న ఔషధాల్లో తొలి స్థానంలో ఉన్న యూఎస్ వాటా ఏకంగా 30 శాతంపైనే ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి రూ.75,385 కోట్ల విలువైన ఔషధాలు యూఎస్‌కు చేరాయి. ఇక యూఎస్ నుంచి భారత్‌కు వచ్చిన మందులు కేవలం రూ.5,199 కోట్ల విలువైనవి మాత్రమే. 2023–24లో భారత్ నుంచి వివిధ దేశాలకు మొత్తం ఔషధ ఎగుమతులు రూ.2,40,887 కోట్లు. ఇందులో జనరిక్ ఫార్ములేషన్స్ (ఫినిష్డ్ డోసేజ్) రూ.1,64,635 కోట్లు. అంతర్జాతీయంగా జనరిక్స్ మార్కెట్ పరిమాణం రూ.39,85,900 కోట్లు. 2030 నాటికి ఇది రూ.68,45,350 కోట్లకు చేరుకుంటుందన్న అంచనాలు ఉన్నాయి. ఆ సమయానికి భారత మార్కెట్ ఎగుమతులతో కలుపుకుని రూ.9,53,150–10,39,800 కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇది రూ.4,76,575 కోట్లు.

### చవకగా నాణ్యమైన ఔషధాలు..

నాణ్యమైన ఔషధాలను చవకగా తయారు చేయడం భారతీయ జనరిక్ కంపెనీల ప్రత్యేకత. కోట్లాది రూపాయలు వెచ్చించి యూఎస్‌ఎఫ్‌డీఏ అప్రూవల్స్ దక్కించుకున్న కంపెనీలు.. యూఎస్‌లో ఉన్న అపార అవకాశాలను కాదనుకునేందుకు సిద్ధంగా లేరని ఓ కంపెనీ ప్రతినిధి అన్నారు. ఎఫ్‌డీఏ ఆమోదం అంటేనే ప్రతిష్టగా భావిస్తారని అన్నారు. భారతీయ మందుల కారణంగా 2013–2022 మధ్య యూఎస్ ఆరోగ్య రంగం రూ.1,12,64,500 కోట్లు ఆదా చేసిందని నివేదికలు చెబుతున్నాయని ఫార్మెక్సిల్ డైరెక్టర్ జనరల్ రాజ భాను తెలిపారు. నూతన, వినూత్న ఔషధాలను యూఎస్ నుంచి భారత్ దిగుమతి చేసుకుంటోంది.

### సిద్ధం కావడానికి నాలుగేళ్లు..

యూఎస్‌ఎఫ్‌డీఏ ఆమోదం కలిగిన తయారీ ప్లాంట్లు భారత్‌లో 650 దాకా ఉన్నాయి. ఈ ధ్రువీకరణ రావాలంటే ప్రమాణాలకు తగ్గట్టుగా ప్లాంటును సిద్ధం చేయడం, ఏఎన్‌డీఏ ఆమోదం, అనుమతులకు నాలుగేళ్లు పడుతుంది. ఇప్పటికిప్పుడు మరో దేశం నుంచి ఔషధాలను దిగుమతి చేసుకుందామని అనుకున్నా యూఎస్‌కు సాధ్యం కాదు. కోవిడ్ మహమ్మారి సమయంలో చైనా, భారత్‌లో ఎఫ్‌డీఏ తనిఖీలు ఆలస్యం అయ్యాయి. దీంతో సరఫరా తగ్గి యూఎస్‌లో ఔషధాల కొరత వచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో టారిఫ్‌లు విధించే అవకాశాలు లేవనే చెప్పవచ్చు. యూఎస్ నుంచి వచ్చే ఔషధాలపై దిగుమతి సుంకాన్ని భారత్ ఎత్తివేసే చాన్స్ ఉంది. యూఎస్‌లో తయారీ ప్లాంట్లు పెట్టాలన్నా అంత సులువు కాదు.

### వినియోగదారులపైనే భారం..

భారత్ నుంచి దిగుమతయ్యే ఔషధాలపై అమెరికా ప్రస్తుతం కేవలం 0.1 శాతం సుంకాన్ని విధిస్తోంది. ఇందుకు విరుద్ధంగా భారత్ 10 శాతం వసూలు చేస్తోంది. యూఎస్ వినియోగిస్తున్న జనరిక్స్‌లో సింహ భాగం భారత్ సమకూరుస్తోంది. భారత్‌లో తయారైన యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియెంట్స్‌పై (ఏపీఐ) యూఎస్ ఎక్కువగా ఆధారపడే అవకాశం ఉంది. ప్రతిపాదిత ప్రతీకార సుంకాలు కొన్ని జనరిక్స్ లాభదాయకతను ప్రభావితం చేయవచ్చు. కానీ ఆ భారాన్ని తుది వినియోగదారులకు బదిలీ చేసే అవకాశం ఉంది.

### ఏపీఐ కంపెనీలకు..

సుంకాలు విధిస్తే ఔషధాలు ప్రియం అవుతాయి. ఇదే జరిగితే యూఎస్ ప్రజలపైనే భారం పడుతుంది. అయితే దీని ప్రభావం ఫినిష్డ్ డోసేజ్ కంపెనీలపైనే ఉంటుంది. ఇక ఏపీఐ త యారీ సంస్థలకు మంచి రోజులు రానున్నాయి. భారత కంపెనీల నుంచే వీటి దిగుమతికి యూఎస్ ఆసక్తిగా ఉండడమే ఇందుకు కారణం. ప్రధానంగా ఆంకాలజీ విభాగంలో అవకాశాలు ఎక్కువ. యూఎస్‌ఎఫ్‌డీఏ ఆమోదం ఉన్న కంపెనీలకు ప్రయోజనం చేకూరుతుంది.

# మహా 'కాసుల' మేళా!

## రూ.3 లక్షల కోట్ల వ్యాపారం అంచనా వేస్తున్న సీఏఐటీ

మహా కుంభమేళా కాసులు కురిపిస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు కోట్లాది మంది భక్తులను ఆకర్షిస్తున్న ఈ వేడుక.. వస్తువులు, సేవల ద్వారా రూ.3 లక్షల కోట్లకు పైగా వ్యాపారం నమోదు చేయనుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) అంచనా వేసింది. ఇది భారత్‌లో అతిపెద్ద ఆర్థిక కార్యక్రమాలలో ఒకటిగా నిలిచిందని సీఏఐటీ సెక్రటరీ జనరల్, చాందినీ చౌక్ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. 144 ఏళ్లకోసారి జరిగే మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభం కాగా ఈ నెల 26 వరకు కొనసాగనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద మతపర, ఆధ్యాత్మిక సమావేశంగా గుర్తింపు పొందిన ఈ కుంభమేళాలో కోట్లాదిమంది భక్తులు పాల్గొన్నారు.

### అంచనాలను మించి..

విశ్వాసం, ఆర్థిక వ్యవస్థ మధ్య సంబంధాన్ని ఈ కార్యక్రమం దృఢంగా నిర్వచించిందని ఖండేల్వాల్ అన్నారు. 'డైరీలు, క్యాలెండర్లు, జనపనార సంచులు, స్టేషనరీ తదితర మహాకుంభ నేపథ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరగడం స్థానిక వాణిజ్యాన్ని పెంచుతోంది. కచ్చితమైన బ్రాండింగ్ కారణంగా అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. మహా కుంభమేళా ప్రారంభానికి ముందు 40 కోట్ల మంది ప్రజలు వస్తారని అంచనా వేశారు. అలాగే దాదాపు రూ.2 లక్షల కోట్ల విలువైన వ్యాపార లావాదేవీలు జరుగుతాయని భావించారు. అయితే దేశవ్యాప్తంగా నెలకొన్న అపూర్వ ఉత్సాహం కారణంగా.. ఉత్సవాలు ముగిసే నాటికి ఇంకా భారీ సంఖ్యలో ఈ మహా కుంభమేళాలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. తద్వారా భారీ స్థాయిలో రూ.3 లక్షల కోట్లకు పైగా వ్యాపారం నమోదు అయ్యే అవకాశం ఉందని ఖండేల్వాల్ చెప్పారు.

### భారీగా ఆర్థిక కార్యకలాపాలు

ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు ఈ కార్యక్రమం గణనీయ ప్రోత్సాహాన్ని అందించిందని, కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించిందని సీఏఐటీ వెల్లడించింది. ఆతిథ్యం, వసతి, ఆహారం, పానీయాలు, రవాణా, మతపర దుస్తులు, పూజా సామగ్రి, హస్తకళలు,



వస్త్రాలు, దుస్తు లు, వినియోగ వస్తువులు, ఆరోగ్య సంరక్షణ, వెల్‌నెస్ సేవలు, మీడియా, ప్రకటనలు, వినోదం, పౌర సేవలు, టెలికం, మొబైల్, ఏఐ ఆధారిత సాంకేతికత, సీసీటీవీ కెమెరాలు, ఇతర పరికరాలు వంటి అనేక వ్యాపార విభాగాల్లో పెద్ద ఎత్తున ఆర్థిక కార్యకలాపాలు నమోదయ్యాయని వివరించింది.

### 150 కిలోమీటర్ల పరిధిలో లబ్ధి

మహాకుంభ మేళా ఆర్థిక ప్రయోజనాలు ప్రయాగ్‌రాజ్‌కు మాత్రమే కాకుండా 150 కిలోమీటర్ల పరిధిలో ఉన్న నగరాలు, పట్టణాలకు కూడా విస్తరించాయి. అయోధ్య, వారణాసి, ఇతర మతపర ప్రదేశాలకు యాత్రికులు వెల్లువెత్తారు. మహాకుంభ మేళా భారత్‌లో వ్యాపారం, వాణిజ్యం, సాంస్కృతిక వ్యవస్థ రూపురేఖలను సానుకూలంగా మారుస్తుందని, ఏళ్ల తరబడి కొత్త రికార్డును సృష్టిస్తుందని భావిస్తున్నారు.

# నీరు, నీరు!



'నీటి పేరు వింటేనే జలజలలాడిపోతాం, నీటితనంతో ప్రాణులం, నిత్య జీవన తేజో విరాజితుల మౌతాం' అంటారు కవి ఎన్.గోపిగారు. నీటితోనే కదా జీవకోటి సజీవంగా కొనసాగుతున్నది. నీరు ప్రాణాధారం. స్వచ్ఛమైన నీటి కోసం, ఈ భూ ప్రపంచం మీది జనం ఎన్ని కన్నీళ్లు విడుస్తున్నారో కదా! నీరే మన తొంబై శాతం ఆరోగ్యాన్ని శాసించేది. నీరు కలుషితమైతే వ్యాధుల వెతలెన్నో మూగుతాయి. ఇంత ముఖ్యమైన, ప్రధానమైన విషయంపట్ల, అవసరంపట్ల మనం చూపిస్తున్న శ్రద్ధ మాత్రం వరుసలో చివరిది. ఈ భూమిపై ఉన్న మొత్తం నీటిలో 97శాతం సముద్రపు నీరే. మరో రెండు శాతం మంచు రూపంలోని నీరు. మిగిలిన ఒక్క శాతం కన్నా తక్కువగా ఉన్న మంచినీరు జీవ కోటికి పనికివొచ్చే నీరు. ఇట్లాంటి నీటిని ఎంత జాగ్రత్తగా వాడాలి. ఎంత స్వచ్ఛంగా చూసుకోవాలి! నీటిని నీటిలానే ఉంచుతున్నామా! ప్రకృతి సిద్ధమైన నీరును కాపాడుకొనే ఆలోచన మనకేమయినా ఉందా! లేదు గాక లేదు. కొంతకాలమయ్యాక చివరికి రేషను మాదిరిగా నీటిని కొలతలేసి పంచాల్సిన పరిస్థితి వస్తదేమో! ఇప్పటికే ప్రపంచంలో 31శాతం ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. 2030 నాటికి మన భారతదేశంలో 40శాతం ప్రజలు తాగునీటి కొరతతో, నీరు అందుబాటులో లేక జీవిస్తారని అంచనా వేస్తున్నారు. అందుకే ఈ నీటి వ్యాపారంలోకి బహుళజాతి సంస్థలు అడుగుపెట్టేసాయి. వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నాయి. ప్రజలందరికి రక్షిత మంచినీటిని అందించాల్సిన ప్రభుత్వాలు చేతులెత్తేస్తున్నాయి. అదొక అంతర్జాతీయ సమస్య. అదలా ఉంచితే, మన దేశంలో ప్రాణాధారమైన నీరు అందిస్తున్న నదులు, చెరువులు, సెలయేరులు ఎంతో కలుషితమైపోతున్నాయి. ప్రకృతిని మన అవసరాలకు వాడుకోవాల్సిందే, కానీ పరిశుభ్రంగా ఉంచడం బాధ్యత. తీసుకున్నంత ఇవ్వాలి. ఇచ్చినంత తీసుకోవాలి. అంతేకాని అరాచకంగా వాడితే అనర్థమే మిగులుతుంది. పారే నదుల నీటిలోనూ ప్లాస్టిక్ మొదలైన కాలుష్యాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మన దేశంలో నదులను పవిత్రంగా భావిస్తాము. నదిలో మునిగి పుణ్యస్నాన మాచరిస్తే పవిత్రులమైపోతామనే విశ్వాసాలు మెండు. కానీ మల మూత్రాలతో, మట్టితో, బూడిదతో, శవాలతో, బాటిళ్లతో, పాన్‌పరాకులతో, ప్యాకెట్లతో, మురికితో నింపిపోతాము. గంగా నది అంటే గొప్ప గౌరవం మనకు. కాలుష్య గంగగా మారిందెందుకు? ప్రక్షాళన జరిగేదెప్పుడు! ఏ నదీపూజలు చేయని చైనాలో నదులెంత శుభ్రంగా ఉన్నాయో చూడండి! కుంభమేళాల పేరుతో నది నీటిని విపరీతంగా కలుషితం చేస్తున్న తీరును మనం గమనిస్తూనే ఉన్నాము. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం కోట్లాది మంది ప్రజలు విరుచుకుపడుతున్నారు. ఈ కుంభమేళా సందర్భంగా స్నానాలు చేస్తే పొందే పుణ్యం గురించి, ప్రయోజనాల గురించీ ప్రభుత్వం విపరీతంగా ప్రచారం చేసింది. తొక్కిసలాటలో ముప్పయి మందికిపైగా ప్రాణాలు కూడా పోయాయి. ఇప్పటికే యాభై కోట్ల మంది జనం నదిలో మునిగిపోయారు. దీంతో నది నీటిలో స్థాయికి మించిన ఫీకల్ కొలీఫామ్ బ్యాక్టీరియా పెరిగిందని, స్నానానికి ఈ నీరు పనికిరాదని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నివేదికనిచ్చింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఎన్జీటీ కూడా కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేసింది. కానీ మన పేరుగాంచిన సనాతన ధర్మకుడు యోగిగారు, స్నానానికే కాదు, తాగడానికి కూడా అనుకూలమేనని దబాయిస్తున్నారు. "మిష్టర్ యోగి.. మీ మంత్రివర్గం మొత్తం కుంభమేళాలో స్నానం చేసిన నీటిని ఓ గ్లాస్ తాగి చూపించండ"ని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సవాలు విసిరారు. కుంభమేళా ప్రారంభానికి ముందు త్రివేణి సంగమ నీటిని పరీక్షించి ఇచ్చిన నివేదికను చూపి, నీటిని తాగవచ్చని ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడు తున్నారు. యోగుల స్వచ్ఛ కాలుష్య ప్రచారాలు ఇలా ఉన్నాయి. దేశ ప్రజలకు మంచినీటిని అన్ని గ్రామాలకు అందించలేని నాయకులు, ప్రజల విశ్వాసాలను రాజకీయాలకు ఉపయోగించుకోవటానికి ఏ మాత్రం సంకోచించటంలేదు. అసత్య ప్రచారానికీ పూనుకొంటున్నారు. ఇప్పటికి కుంభమేళా నిర్వహణకు ఏడు వేల కోట్ల రూపాయిల్ని కేటాయించి ఖర్చు చేస్తున్నది ప్రభుత్వం. దీని చుట్టూతా పెద్ద ఆర్థిక వ్యాపారమూ సాగుతున్నది. ప్రయాగ్‌రాజ్‌లో మూడు లక్షల కోట్ల వ్యాపారం జరుగుతోందని తెలిసింది. వ్యాపారులకు లాభాలు, ప్రభుత్వ సొమ్ము అంటే ప్రజల సొమ్ము నదుల పాలు, నదులు కాలుష్యం పాలు, ఇదీ మేళా జనసందోహపు సమీకరణం! ఇంకోవైపు చూడండి. ఎండాకాలం కుండలూ, బిందెలూ పట్టుకుని మైళ్లకు మైళ్లు మంచినీటి కోసం జనం బారులు తీరుతుంటారు. ఇదీ మన దేశ పురోభివృద్ధి దశ. ఇప్పటికైనా మేల్కోవాలి!



# దృశ్యం-3.. తెలుగు సంగతేంటి?



మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్.. రీసెంట్ గా సినీ ప్రియులకు గుడ్ న్యూస్ చెప్పిన విషయం తెలిసిందే. దృశ్యం 3ను అధికారికంగా అనౌన్స్ చేశారు. జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన క్రైమ్ థ్రిల్లర్ దృశ్యం.. 2013లో రిలీజ్ అయ్యి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ తర్వాత మిగతా భాషల్లో రీమేక్ అయ్యి మంచి రెస్పాన్స్ అందుకుంది. ఆ తర్వాత దృశ్యం-2.. కూడా వచ్చింది. కరోనా వల్ల ఓటీటీలో రిలీజ్ అయిన ఆ మూవీకి వేరే లెవెల్ హిట్ అయింది. ముఖ్యంగా మోహన్ లాల్ యాక్టింగ్, జీతూ మేకింగ్ కు అంతా ఫిదా అయ్యారు. తెలుగులో కూడా రెండు సిరీస్ చిత్రాలు.. మంచి హిట్స్ అయ్యాయి. అదే సమయంలో మూడో భాగం ఉంటుందని కూడా జీతూ అనౌన్స్ చేశారు.ఆ మధ్య మూవీ స్టార్ట్ అవ్వడానికి మూడు నాలుగేళ్లు పడుతుందని తెలిపారు. రీసెంట్ గా దృశ్యం 3 స్క్రిప్ట్ రెడీ అయిందని తెలుస్తోంది. గతం ఎప్పటికీ నిశ్శబ్దంగా ఉండదు.. దృశ్యం 3 రాబోతోందని ట్వీట్ చేశారు. మరికొద్ది నెలల్లో రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కానుందని తెలుస్తోంది. దీంతో అంతా వెయిట్ చేస్తున్నారు.అదే సమయంలో ఇప్పుడు మిగతా లాంగ్వేజెస్ వెర్షన్స్ సంగతేంటేనది చర్చ జరుగుతోంది. బాలీవుడ్ వెర్షన్ ను మళ్లీ అజయ్ దేవగన్ చేయనున్నారు. 2025లో షూటింగ్ స్టార్ట్ కానుంది. ప్రస్తుతం దే దే ప్యార్ దే 2తో బిజీగా ఉన్నారు. ధమాల్, రేంజర్ చిత్రాలు చేయనున్నారు. ఆ తర్వాత అభిషేక్ పాఠక్ దర్శకత్వంలో దృశ్యం-3ను కంప్లీట్ చేయనున్నారు. అయితే 2025 అంతా అజయ్ దేవగన్ బిజీబిజీగా గడుపుతున్నట్లే. మధ్యలో రైడ్-2, సన్ ఆఫ్ సర్దార్-2 చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. గోల్ మాల్ 5 కూడా పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్ లో ఉంది. అయితే తెలుగు వెర్షన్ విషయంలో ఇంకా క్లారిటీ లేదు. ఆయనే యాక్ట్ చేస్తారా లేదా అన్న విషయంపై ఎలాంటి అప్డేట్ కూడా రాలేదు. దీంతో వెంకటేష్ గమనిస్తున్నారా అని అంతా కామెంట్లు పెడుతున్నారు. ఆయన రీసెంట్ గా సంక్రాంతికి వస్తున్నాం సీక్వెల్ ను చేస్తామని ప్రకటించారు. అనిల్ రావిపూడితో మరిన్ని చిత్రాలు చేస్తామని తెలిపారు. మరి ఇప్పుడు దృశ్యం -3 విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరం. అయితే ఆయన కెరీర్ లో దృశ్యం రెండు భాగాలు మంచి హిట్స్ సాధించాయి కాబట్టి.. మూడో భాగం ఆయనే చేసే అవకాశం ఉంది. మరి చూడాలి ఏం జరుగుతుందో..

# అంజలి న్యూ లుక్: గ్లామరస్ కిల్లర్


టాలీవుడ్ అందాల తార అంజలి మరోసారి తన గ్లామర్ లుక్ తో నెట్టింట హీటెక్కించింది. సినిమాల్లో సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ తెలుగమ్మాయి, తాజాగా తన స్టన్నింగ్ ఫోటోషూట్ తో ఫ్యాషన్ ప్రపంచాన్ని షేక్ చేస్తోంది. బ్లాక్ అవుట్‌ఫిట్‌లో అంజలి చూపించిన గ్లామరస్ లుక్ అభిమానుల హృదయాలను దోచుకుంటోంది.ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో అంజలి నీలిరంగపు డిజైనర్ బ్రా అలాగే డీప్ స్లిట్ గల డ్రెస్‌లో కనిపిస్తూ తన అందాన్ని మరింత హైలైట్ చేసింది. స్టైలిష్ వేర్‌లో కనిపించిన ఆమె, మాస్ క్లాస్ ప్రేక్షకులను ఒకేసారి ఆకర్షించగలిగే విధంగా తన హావభావాలను ప్రదర్శించింది. ఆమె కళ్ళలో కనిపించే భావాలు, సింపుల్ మెక్అప్ కర్లీ హెయిర్ స్టైల్ ఆమె లుక్‌కు మరింత గ్లామర్‌ని జోడించాయి.ఈ ఫోటోలకు "క్యాచ్ ది వైబ్" అంటూ క్యాప్షన్ ఇచ్చిన అంజలి, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ స్టైలిస్ట్ మనోగ్న గోల్లపూడి ఈ లుక్‌కు స్టైలింగ్ చేయగా, ఆహిలా ఖాన్ డిజైన్ చేసిన అవుట్‌ఫిట్‌లో ఆమె మరింత అందంగా కనిపించింది. జ్యువెల్స్ ఎంపిక, లైట్ మేకప్ ఆమెను ఒక అందమైన డివా లా మార్చేశాయి.అంజలి నటనా పరంగా సినిమాలు తగ్గించినా, సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన అందం, స్టైల్ తో ఫ్యాన్స్‌ను కనువిందు చేస్తోంది. ఇటీవల 'గేమ్ చేంజర్' సినిమాతో ఫ్యాన్స్‌ను అలరించిన ఆమె, వెబ్ సిరీస్‌లలోనూ తళుక్కు మంటోంది. ఈ తాజా ఫోటోషూట్, ఆమెను మరోసారి ట్రెండింగ్‌లోకి తెచ్చింది. ఈ లుక్స్‌తో అంజలి, ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేయడమే కాదు, ఆమెకు ఇంకా ఎన్నో బిగ్ ఆఫర్లు వచ్చేలా చేస్తోంది. మరి, ఈ గ్లామర్ డోస్ తర్వాత అంజలి బిగ్ స్క్రీన్‌పై మళ్లీ స్టన్నింగ్ ఎంట్రీ ఇస్తుందా? అనేది ఆసక్తిగా మారింది.




# ప్రభాస్‌ని అర్థం చేసుకున్న ఒక మంచి లేడీ ఫ్రెండు




మలయాళం, తమిళంలో కథానాయికగా నటించిన మాళవిక మోహనన్ తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్న సంగతి తెలిసిందే. మలయాళంలో పట్టం పోల్ (2013)తో అరంగేట్రం చేసిన మాళవిక..ఆ తర్వాత మజీద్ మజీది దర్శకత్వం వహించిన బియాండ్ ది క్లౌడ్స్ (2017)లో తన నటనతో ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. రజనీకాంత్‌తో కలిసి పెట్టా (2019) , విజయ్‌తో కలిసి మాస్టర్ (2021) లాంటి హిట్ చిత్రాలలో నటించింది. యుద్ధ అనే హిందీ చిత్రంలో చివరిగా కనిపించింది. తదుపరి పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ సరసన 'రాజా సాబ్'తో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతుంది. తాజా ఇంటర్వ్యూలో 'ది రాజా సాబ్' చిత్రీకరణ సమయంలో తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి మాళవిక మాట్లాడారు. కొత్త పరిశ్రమ, కొత్త భాషలో నటించడం సవాల్ అనిపించినా కానీ, కొత్త విషయాలు నేర్చుకునేందుకు అవకాశం ఉంటుందని, దానికి తాను అలవాటు పడ్డానని మాళవిక తెలిపింది. కొత్త నగరంలో కొత్త సంస్కృతి అలవాటు చేసుకున్నానని కూడా వెల్లడించింది. నేను భయంతో ఉన్నా భాష పై ఆసక్తిగా ఉన్నాను. తెలుగు పదాలు పలికే విధానం, శబ్ధం నచ్చింది. నేను నటించని హారర్ కామెడీ శైలి నచ్చింది. ప్రతిదీ తెలుసుకునేందుకు నేను ఉత్సాహంగా ఉన్నాను. చాలా చిత్రాలలో ముఖ్యంగా హీరో ఎదిగే కొద్దీ, స్త్రీ పాత్ర తగ్గిపోతుంది. కానీ 'ది రాజా సాబ్' విషయంలో అలా జరగలేదు అని వెల్లడించింది. ది రాజా సాబ్ లో పాత్రను ఓకే చేయడానికి కారణం.... సినిమా అంతా కథానాయిక పాత్ర ఉంటుంది. నటించేందుకు స్కోప్ ఉన్న పాత్ర కూడా. కొన్ని అద్భుతమైన సన్నివేశాల్లోను నటించాను. ఇంత భారీ చిత్రంలో నటీమణుల పాత్రల్ని చూపేందుకు స్కోప్ తక్కువ. కానీ నాకు ఆ పాత్ర చాలా నచ్చింది" అని తెలిపింది. నేను ఎప్పుడూ డార్లింగ్ ప్రభాస్‌తో కలిసి పనిచేయాలని కోరుకున్నాను.. బాహుబలికి అతిపెద్ద అభిమానిని.. అని తన హీరోని పొగిడేసింది. దర్శకుడు మారుతి చాలా స్వీట్.. సెట్లో అన్నీ సవ్యంగా జరిగాయని అనుకుంటున్నాను అని మాళవిక తెలిపింది. ప్రభాస్ సెట్లో ఎలా ఉంటాడో కూడా మాళవిక చెప్పింది. నిజానికి ప్రభాస్ చాలా సపోర్టివ్. చాలా కంఫర్టబుల్‌గా మారుస్తాడు. అతడు మనతో మాట్లాడతాడు. సెట్లోకి మంచి ఆహారం పంపుతాడు. అతడు అట్టహాసంగా స్వాగతిస్తాడు. బిర్యానీ తినిపిస్తాడు.. నాకు మాత్రమే కాదు. నా టీమ్ మొత్తానికి కూడా చాలా ఆహారం పంపేవాడు. అతడు నిజంగా చాలా స్వీట్. అతడి కామిక్ టైమింగ్ గొప్పది. హాస్యంతో చాలా నవ్విస్తాడు.. అని ప్రభాస్ గురించి మాళవిక చాలా చెప్పింది. ది రాజా సాబ్ 10 ఏప్రిల్ 2025న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కావాల్సి ఉంది. అయితే షూటింగ్ డిలే కారణంగా నిర్మాతలు త్వరలో కొత్త తేదీని ప్రకటిస్తారని చెబుతున్నారు. మారుతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు



# ఇదెక్కడి విచిత్రం.. ఓటీటీలో తుంబాడ్ రీరిలీజ్..







ఈ రోజుల్లో ఏ సినిమా అయినా థియేటర్లలో రిలీజైన వెంటనే పైరసీల్లోకి హెచ్‌డి క్వాలిటీతో వచ్చేస్తుంది. దీంతో ఓటీటీ రిలీజ్ వరకు ఎవరూ ఆగడం లేదు. ఇలాంటి నేపథ్యంలో ఓ సినిమా మాత్రం చాలా రేర్ ఫీట్ ను సాధిస్తుంది. 2018లో థియేటర్లలో రిలీజైన తుంబాడ్ మూవీకి అప్పట్లో అనుకున్నంత రెస్పాన్స్ రాలేదు. గతేడాది రిలీజైన ఈ సినిమా ఎవరూ ఊహించని విధంగా రూ.31 కోట్లు కలెక్ట్ చేసి రీరిలీజుల్లోనే ఎక్కువ వసూళ్లు రాబట్టింది. గతంలో తుంబాడ్ రెండు ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ లో స్ట్రీమింగ్ అయ్యేది. కానీ ఎప్పుడైతే రీరిలీజ్ అన్నారో ఆ టైమ్ లో మాత్రం ఏ ఓటీటీలోనూ తుంబాడ్ కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తుంబాడ్ ఓటీటీలోకి వచ్చింది.గతంలో ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అయ్యేది. కానీ ఇప్పుడు అందులో కనిపించడం లేదు. తాజాగా తుంబాడ్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతుంది. ముంజ్యా, స్త్రీ 2 లాంటి హారర్ కామెడీ మూవీస్ థియేటర్లలో హిట్ కావడంతో.. అదే సమయంలో మళ్లీ విడుదలైన తుంబాడ్ మూవీ సైతం మంచి రెస్పాన్స్ అందుకుంది. మరాఠా జానపద కథల ఆధారంగా రూపొందిన ఈ సినిమాలోని టెక్నికల్ క్వాలిటీస్, విజువల్స్, మ్యూజిక్ అన్నీ సినిమాను మళ్లీ మళ్లీ చూసేలా చేశాయి. తుంబాడ్ లోని విచిత్ర సినిమాటోగ్రఫీ, సౌండ్ స్కేప్, సినిమాను తెరకెక్కించిన పరిసరాలన్నీ నేచురల్ గా ఉండటం వల్ల ఈ సినిమాకు రిపీట్ ఆడియన్స్ ఉన్నారు. ఇప్పటివరకు ఓటీటీలో ఒక సినిమా రీరిలీజ్ అవడం బహుశా ఇదే మొదటి సారి అయుండొచ్చు.వందేళ్లలో అసలు ఎవరూ వెళ్లని చోటుకి ఎళ్లి మరీ ఈ సినిమాను షూటింగ్ జరపడం తోనే అందరినీ ఎట్రాక్ట్ చేసిన తుంబాడ్ టీమ్, ఇప్పుడు దానికి సీక్వెల్ ను ప్లాన్ చేస్తుంది. రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహించిన ఈ సినిమా ఇప్పటికే ఎన్నో రేట్ ఫీట్స్ ను సాధించింది. ఇలాంటి ఫీట్స్ ను మళ్లీ భవిష్యత్తులో మరేదైనా సినిమా సాధించగలదని కూడా చెప్పలేం. ప్రస్తుతం తుంబాడ్ సీక్వెల్ కోసం ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు.

# రాముడు - రావణుడి మధ్య వార్!




బాలీవుడ్ దర్శకుడు నితిష్ తివారీ ఇతిహాసం %-%రామాయణం%-% ఆధారంగా %-%రామాయణ్%-% ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. రాముడి పాత్రలో రణబీర్ కపూర్.. సీత పాత్రలో సాయి పల్లవి...రావణుడి పాత్రలో యశ్..హనుమంతుడి పాత్రలో సన్నిడియోల్ లాంటి స్టార్లతో భారీ కాన్వాస్ పై తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ప్రధాన పాత్రలపై షూటింగ్ జరుగుతోంది. అయితే రావణుడు మాత్రం ఇంకా సెట్స్ లో అడుగు పెట్టలేదు. తాజాగా ఆ సమయం రానే వచ్చేసింది. రావణుడి పాత్రకు సంబంధించి షూటింగ్ ముంబైలో ప్రారంభ మైనట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా రావణుడిపై సన్నివేశాలకు ప్రత్యేకమైన గ్రీన్ మ్యాట్ సిద్ధం చేసారు. ఆ గ్రీన్ మ్యాట్ పై రాముడు-రావణుడి మధ్య యుద్ధ సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. అయితే ఇందులో కేవలం రావణుడి పై మాత్రమే యుద్ధ సన్నివేశాలు చిత్రకరిస్తున్నారట. రాముడు రణబీర్ కపూర్ త్వరలోనే షూట్ లో జాయిన్ అవుతాడని సమాచారం. రామ-రావణుడి మధ్య యుద్ధం అంటే బాణం వార్. ఇరువురు బాణాలు సంధించుకుని యుద్ధానికి తెర తీస్తారు. ఈ నేపథ్యంలో యశ్ పై మాత్రమే సోలోగా ఈ సీన్స్ ముందుగా షూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యశ్ వెర్షన్ పూర్తయిన తర్వాత రణబీర్ వెర్షన్ మొదలవుతుందని తెలుస్తోంది. అటుపై మరిన్ని వార్ సన్నివేశాలు ఇద్దరి కాంబోలో ఉంటాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ సన్నివేశాల చిత్రీకరణకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారట. గ్రీన్ మ్యాట్ సెట్ అంతా చాలా నేచురల్ గా ఉంటుందని సమాచారం. ఈ సన్నివేశాలకు సంబంధించి సీజీ వర్క్ కూడా ఎక్కువగా ఉంటుందని సాంకేతిక విభాగం చెబుతుంది. దీనికి సంబంధించిన పనులు హాంగ్ కాంగ్ స్టూడియోలో జరుగుతాయని సమాచారం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com